

18 వ వసంతంలోకి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్





బుధవారం 26 ఫిబ్రవరి 2025 పేజీలు 10


## బిల్డ్ నౌ శిక్షణ తరగతులు
# ప్రారంభించిన మేయర్

**మార్చి 09 వరకు ఆర్కిటెక్టు, ఇంజనీర్లకు బిల్డ్ నౌ డిసిఆర్‌పై శిక్షణ**




హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):ఫాస్ట్ ట్రాయింగ్ స్క్రూటినీ సిస్టమ్ కోసం అధునాతన సాంకేతికతతో కూడిన యూనిఫైడ్ సింగిల్ విండో సిస్టమ్ అమలులో భాగంగా బిల్డ్నౌ శిక్షణ కార్యక్రమాన్ని జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో మంగళవారం నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతతో రూపొందించిన ఫాస్ట్ ట్రాయింగ్ స్క్రూటిని సిస్టం ద్వారా నిర్మాణ అనుమతుల ప్రక్రియ సులభతరం, వేగవంతమవుతుందని తెలిపారు. బిల్డ్ నౌ ద్వారా నగర పౌరులు ఆన్ లైన్ లోనే తమ నిర్మాణ అనుమతుల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని, అదేవిధంగా అనుమతులను త్వరితగతిన పొందవచ్చన్నారు. ఈ విధానం పారదర్శకతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. నగర పౌరులకు, సంబంధిత అధికారులకు, ఆర్కిటెక్ట్ లకు, ఇంజనీర్లకు ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందన్నారు. నిర్మాణ అనుమతులు నిర్ణీత కాల వ్యవధిలో పొందడంతో పాటు అన్ని అనుమతులు సింగిల్ విండో సిస్టం లో తీసుకునేలా రూపొందించడం జరిగిందన్నారు. బిల్డ్ నౌ శిక్షణ కార్యక్రమాన్ని అందరూ వినియోగించుకొని బాగా నేర్చుకోవాలని ఆర్కిటెక్ట్ లు, ఇంజనీర్లకు మేయర్ సూచించారు. జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి మాట్లాడుతూ... జీహెచ్ఎంసీలో బిల్డ్ నౌ కార్యక్రమాన్ని ప్రారంభించామని, దీంతో ఉన్న సిస్టమ్ కు కొత్త ఫీచర్స్ తో నిర్మాణ అనుమతుల ప్రక్రియకు వన్ సింగిల్ ఫ్లాట్ ఫాం గా పనిచేస్తుందన్నారు. అప్లికేషన్స్, అనుమతుల ప్రక్రియ పారదర్శకంగా, సులువుగా ఉంటుందని పేర్కొన్నారు. జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ మాట్లాడుతూ... బిల్డ్ నౌ కొత్త సిస్టంతో భవన అనుమతిలో జాప్యం జరగకుండా ఉంటుందని, అన్ని అనుమతులు సింగిల్ ఫ్లాట్ ఫాం లో ఒకే చోట లభిస్తాయని తెలిపారు. ఇట్టి శిక్షణ కార్యక్రమం భవనాల రూపకల్పన, అనుమతుల ప్రక్రియలో పారదర్శకతను పెంచేందుకు దోహదపడుతుందని అన్నారు. ప్రామాణిక నిర్మాణ నిబంధనల మేరకు ప్రాజెక్ట్‌లు,

మిగతా 2లో

## నిజాంపేట్‌లో
# కమర్షియల్ దోపిడీ

- రెసిడెన్షియల్ అనుమతులతో కమర్షియల్ నిర్మాణం
- మరో వైపు అక్రమ నిర్మాణాలు
- అందినకాడికి దోచుకుంటున్న కమిషనర్, ఏసిపి, టీపీఎస్ చైన్మెన్లు






కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 25 ( మేజర్ న్యూస్) నిజాంపేట్ కార్పొరేషన్ లో కార్పొరేషన్ కమిషనర్ తో పాటు టౌన్ ప్లానింగ్ ఏసిపి, టీపీఎస్, చైన్మెన్లు స్మార్ట్ గా దోచుకుంటున్నారు. అక్రమ నిర్మాణాల వద్ద ఎవరి లెక్కలు వారివే.. ఎవరి వాటాలు వారివే. కాసులిస్తే చాలు ఇక్కడ అక్రమం సక్రమమేనని చెప్పాలి. రెసిడెన్షియల్ అనుమతుల్తో కమర్షియల్ నిర్మించినా అనుమతులకు మించి అక్రమ అంతస్తులు నిర్మించినా లంచం పడేస్తే చాలు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఫలితంగా కార్పొరేషన్ లో అక్రమ నిర్మాణాలు మూడు పువ్వులు ఆరుకాయలుగా రాజ్యమేలుతున్నాయి. రెసిడెన్షియల్ అనుమతుల తో కమర్షియల్ నిర్మాణం నిజాంపేట్ మున్సిపల్ అధికారులు (273020// 0086/2023) నిర్మాణానికి మున్సిపల్ అధికారులు స్టీల్ట్ ప్లస్ 3 అంతస్తులు మాత్రమే అనుమతి ఇవ్వగా నిర్మాణ దారుడు ఏకంగా స్టీల్ట్ ప్లస్ 5 ఆ పై రేకుల షెడ్డుతో 6వ అంతస్తు కూడా నిర్మాణం పూర్తి చేశాడు. అది కూడా కమర్షియల్ నిర్మాణం చేశాడు. నిబంధనలకు ప్రకారం తీసుకున్న

మిగతా 2లో

# సమస్యల వలయంలో బిసి వసతి గృహం

- ఫ్యాన్లు, కిటికీలు లేక విద్యార్థుల అవస్థలు
- మధు యాష్కిని కలిసిన విద్యార్థులు
- వసతి గృహంలో సమస్యలపై ఏ కరువు
- డిప్యూటీ డైరెక్టర్‌కు ఫోన్ చేసి సమస్యలు వివరించిన యాష్కి గౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురం సుష్మ వద్ద ఉన్న బిసి సంక్షేమ కళాశాల వసతి గృహంలో సమస్యలు తాండవిస్తున్నాయి. సుమారు మూడు వందల మంది ఉన్న వసతి గృహం సరైన మౌలిక సదుపాయాలు లేక విధ్యార్ధులు అవస్థలు పడుతు న్నారు. వసతి గృహంలో సరైన ఫ్యాన్లు, కిటికీలులేవని విధ్యా ర్థులు వాపోయారు. ఈ మేరకు సోమవారం విధ్యా ర్థులు టి. పిసిసి ప్రచార కమిటి చైర్మన్, మాజీ ఎంపి మధు యాష్కి గౌడ్‌ను కలిసి హాస్టల్‌లో ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. సుమారు 300 మంది విధ్యార్థులం ఉంటు న్నామని, హాస్టల్‌లో కనీస సదుపాయాలు లేవని, ఒకే గదిలో

మిగతా 2లో


# మహాశివరాత్రి శుభాకాంక్షలు

**పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ**



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల కు పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. హిందువుల పండగల్లో ముఖ్యంగా శివరాత్రి ప్రశస్తమై నదన్నారు. తపస్సు, యోగ, ధ్యానం అభ్యాసంతో క్రమంగా జీవితంలో అత్యధికంగా మంచిని చేరటానికి, ముక్తి పొందడానికి రోజంతా ఉపవాసం, రాత్రంతా జాగరణ చేస్తారని తెలిపారు. నిష్ఠగా శివరాత్రి పర్వదినాన్ని ఆచరించడం ద్వారా సులభంగా ఆధ్యాత్మిక శక్తి పెంచుకోడానికి దోహదపడుతుందన్న విశ్వాసం వ్యక్తం చేశారు.

# నేడు రైతు బజార్ ట్రీ పార్క్‌లో మహా శివరాత్రి వేడుకలు

**● అభిషేకాలు, అర్చనలు - సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు ● భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్న నిర్వాహకులు**

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃమహా శివరాత్రిని పురస్కరించుకొని వనస్థలిపురం రైతు బజార్ వెనుక ఉన్న పార్క్‌లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పతంజలి యోగా సాధన సమితి యోగా గురువు శ్రీనివాస్, అధ్యక్షులు ఎస్. ఎల్. యాదయ్య, ప్రధాన కార్యదర్శి యోగా గురువు గంగం శివశంకర్, ట్రెజరర్ సిహెచ్. కృష్ణలు ఒక ప్రకటనలో తెలిపారు. మహా శివ రాత్రి పర్వ దినం సందర్భంగా మొదటి సారిగా మహోత్సవంలో భాగంగా అభిషేకములు, అర్చనలు, సాంప్రదాయ నృత్యాలు, హరిచంద్ర కాటి సీను ఘట్టము నాటిక ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. సాయంత్రం 7 గంటల నుండి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభమవుతాయని, పతంజలి యోగా సాధన సమితి, వాకర్స్ అసోసియేషన్, షెటిల్ స్పోర్ట్స్ అసోసియేషన్, ఉమెన్స్ వాకర్స్ అసోసియేషన్, సీనియర్ సిటిజన్స్, ఎహెచ్‌డబ్ల్యు అసోసియేషన్, దుర్గాస్థలి ఆలయ కమిటి వారి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పరమ శివుని కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు. పూర్తి వివరాలకు 7981617211, 9948246789 ఫోన్ నెంబర్లలో డా. శూలపాణి ని సంప్రదించాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. భక్తులు తెలుపు రంగు దుస్తులు ధరించి రావాలని ఈ సందర్భంగా నిర్వాహకులు తెలిపారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి : మాజీ ఉప మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్

### ప్రధానోపాధ్యాయులు అజమోహినుద్దీన్ ఆధ్వర్యంలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు






జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ మాజీ ఉప మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం జెడ్‌పిహెచ్‌ఎస్ జవహర్‌నగర్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అజమోహినుద్దీన్ ఆధ్వర్యంలో వార్శికోత్సవాన్ని ఘణంగా నిర్వహించారు. ఈవేడుకకు మాజీ డిప్యూటి మేయర్ ముఖ్య అతిధిగా హాజరైనారు. ఈసందర్భంగా ఆయన ప్రసంగిస్తూ...విద్యార్థి దశ నుంచే మంచి క్రమశిక్షణతో ముందుకు వెళ్లాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టంగా చదువుకోవాలన్నారు. విద్యార్థులు బాగా చదివి జిల్లాలోనే పాఠశాలకు మంచి పేరు తీసుకరావాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్దికి తన వంతు ఎల్లప్పుడు కృషి చేస్తానని తెలిపారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థివిద్యార్థులకు రూ. 10 వేల నగదు బహుమతి అందజేస్తానన్నారు. పాఠశాల విద్యార్థివిద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాళ్లు విద్యార్థుల తల్లిదండ్రులు, నాయకులు తదితరులు పాల్గోన్నారు.

# నిజాంపేట్‌లో కమర్షియల్ దోపిడీ

**మొదటి పేజి తరువాయి :**అనుమతికి గాను 48 మార్టిగేజ్ చేశాడు. నిబంధనల ప్రకారం భవన నిర్మాణాన్ని పరిశీలించాకే మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఎన్‌ఓసీ జారీ చేయాల్సి ఉంటుంది. సదరు భవన నిర్మాణ దారుడి నుండి టౌన్ ప్లానింగ్ చైన్ మేన్లు, న్యాక్ ఇంజినీర్లు, సెక్షన్ అధికారిని, ఏసిపి, కమిషనర్ భారీగా దోచుకునీ అక్రమ నిర్మాణం పట్ల ప్రేమ కురిపిస్తున్నారు. ★ఎన్ ఓ సీ లేకుండానే విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ మంజూరు. మున్సిపల్ ఆక్ట్ 2019 ప్రకారం నిర్మాణ భవనానికి ఎన్ ఓ సీ లేకుండా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేయడానికి వీలులేదు. కానీ ప్రగతి నగర్ విద్యుత్ సెక్షన్ అధికారి అందిన కాడికి దోచుకుని ఎలాంటి ఎన్ వో సీ లేకుండానే విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ చేయడం జరిగింది. రెసిడెన్షియల్ నిర్మాణ అనుమతులు ఉండటం కారణంగా రెసిడెన్షియల్ కోటాలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేశారు. బిల్డింగ్ ఆకుపెన్సి వచ్చేవరకు విద్యుత్ సప్లై కానీ మరియు విద్యుత్ మీటర్లు కానీ మంజూరు చేయరాదు, నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ప్యానెల్ బోర్డు ఏర్పాటు చేసిన ఏ ఈ పై చర్యలు తీసుకోవాలని సర్వత్రా డిమాండ్ చేస్తున్నారు. **★గ్రౌండ్ ప్లస్ టు అనుమతులే ..** నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి ప్రగతినగర్ వాసవి లే అవుట్ లో ప్రస్తుతం పదుల సంఖ్యల్లో అక్రమ నిర్మాణాలు చోటుచేసుకుంటున్నాయి. దాదావు ప్రతి భవనానికి గ్రౌండ్ ప్లస్ 2 అనుమతులు మాత్రమే ఉన్నాయి. కానీ నిర్మించింది మాత్రం గ్రౌండ్ ప్లస్ 4 అంతస్థులు. నిబంధనలు అతిక్రమించి నిర్మిస్తున్న నిర్మాణాల వద్ద అడ్డగోలుగా దోచుకుంటున్నారు. ఇదిలా ఉంటే శ్రీ ఓ గల్లి లీడర్ ఎమ్మెల్యే పేరు చెప్పి అన్ని భవనాలు నేనే చూసుకుంటా అంటూ మేనేజ్ చేస్తున్నట్లు సమాచారం. ఎంతో గొప్ప పేరున్న ఎమ్మెల్యే ను బద్నాం చేస్తున్న గల్లి లీడర్ ను పార్టీ నుండి సస్పెండ్ చేయాలని ఆ పార్టీలో డిమాండ్ వినిపిస్తుంది..

### ప్రముఖ కంపెనీలో జాబ్ అవకాశం కల్పిస్తానంటూ మోసగించిన

# మోసగాడిని అరెస్టు చేసిన నగర సైబర్ క్రైమ్ పోలీసులు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః దేశంలోనే ఎంతో పేరుగాంచిన కంపెనీలో ఉద్యోగ అవకాశం కల్పిస్తానంటూ ఓ నిరుద్యోగినుంచి సుమారు 16లక్షల మేరకు డబ్బులు దండుకుని నిండా మోసగించిన ఘరానా మోసగాడిని నగర సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టుచేసినట్లు హైదరాబాద్ సైబర్ క్రైమ్ డి.సి.పి. తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి....ఉత్తర్ ప్రదేశ్‌కు చెందిన ధర్మేందర్‌కుమార్ (30),అనే మోసగాడు,అమాయకులను నిండా మోసం చేసేందుకుగాను దేశంలోనేగాక,దుబాయ్ దేశంలోకూడ ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానంటూ డిల్లీని కేంద్రంగా చేసుకుని కాల్ సెంటర్‌ను నడుపుతున్నాడు. అయితే, ఇప్పటికే ఇతడు దేశంలోని పలు ప్రాంతాలకు చెందిన ఐదుగురు అమాయకులు ఇతని వలలోపడి మో' సపోయారన్నారు. ఇదిలా ఉండగా .... అంబర్‌పేట్‌కు చెందిన 49 ఏళ్ళ బాధితుడు జూలై,2024లో “వన్ గో టు కెరియర్” పేరుతో ఓ వెబ్‌సైట్‌ను ప్రారంభించాడు. ఈ వెబ్‌సైట్‌నుచూసి, బాధితుడు ఉద్యోగంకోసం రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. బాధితుడికి వెబ్‌సైట్ తరపున 968 నెంబర్‌తో కాల్ వచ్చింది. మీకు ఆప్టమ్ కంపెనీ హైదరాబాద్ బ్రాంచ్‌లో ఉద్యోగ అవకాశం కల్పించేందుకు జాబ్ అపాయిం టెమెంట్ లేబర్ పంపుతున్నామని, అందుకు డబ్బులు పంపాలని తెలపడంతో, బాధితుడు అందుకు గాను వెంటనే రూ.15,88,347లు పలు రకాల బ్యాంకు ఖాతాల నెంబర్లతో డబ్బులు పంపాడు. అయినప్పటికి, ఆ మోసగాడు, మరింత డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేయడంతో ఒక్కసారిగా బాధితుడు నిరాశకు గురిఅయి,నగర సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించగా, తమ పోలీసులు రంగంలోకి దిగి, ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానంటూ అమాయకులను మోసగిస్తున్న ఘరానా మోసగాడిని వలపన్ని పట్టుకుని,అతనివద్దనుంచి మూడు సెల్‌ఫోన్లు,మూడు ల్యాప్‌టాప్‌లను స్వాధీనం చేసుకున్నట్లు డి.సి.పి.తెలిపారు. ఈ కేసును ఇన్‌స్పెక్టర్ కె. మధుసూదన్‌రావు, ఎస్.ఐ.లు మహిపాల్,హెచ్.సి.లు మహేశ్వర్‌రెడ్డి,అబ్దుల్ కరీం,పి.స.లు, పి. సంపత్‌కుమార్,డి. వేంకటేశ్వర్లు,మహ్మద్ ఫారూఖ్‌లుకల్సి ఛేధించారు.

# సమస్యల వలయంలో బిసి వసతి గృహం

**మొదటి పేజి తరువాయి :**40 మందికి పైగా నిద్రిస్తున్నామని, హాస్టల్‌కు ఫ్యాన్లు, కిటికీలు కూడా సరిగా లేవన్నారు. ఒకే గదిలో 40 మందికి పైగా నిద్రిస్తున్నామని, హాస్టల్‌కు సరైన ఫ్యాన్లు, కిటికీలు కూడా సరిగా లేవన్నారు. మూత్ర శాలలు కూడా సరిగ్గా లేవని విధ్యార్దులు వాపోయారు. కళాశాలకు ఉదయమే వెళ్లాల్సి ఉన్నా కూడా బోజనం తయారు కావడం లేదని విధ్యార్దులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై సంబందిత అధికారులకు పలు మార్లు ఫిర్యాదు చేసినా కూడా పట్టించుకోవడం లేదని విధ్యార్దులు మధు యాష్కి గౌడ్‌కు వివరించారు. స్పందించిన మదుయాష్కి వార్డెన్‌తో పాటు జిల్లా బిసి సంక్షేమ హాస్టల్స్ డిప్యూటీ డైరెక్టర్ బోనోతు కేశురాం తో ఫోన్‌లో సంప్రదించి విధ్యార్దుల సమస్యలను వివరిస్తు తక్షణమే వసతి గృహాన్ని సందర్శించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. త్వరలోనే వసతి గృహాన్ని సందర్శించి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తానని మధు యాష్కి గౌడ్ విధ్యార్దులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టి పిసిసి ప్రచార కమిటి ఎగ్జిక్యూటివ్ మెంబర్ దాము మహేందర్‌యాదవ్ పాల్గొన్నారు.

## బిల్డ్ నౌ శిక్షణ తరగతులు ప్రారంభించిన మేయర్



**మొదటి పేజి తరువాయి :** డ్రాయింగ్ లను ప్రణాళిక బద్దంగా రూపొందించేందుకు ఆర్కిటెక్ట్ లు, ఇంజనీర్లకు ఇట్టి శిక్షణా ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ... బిల్డ్ నౌ సిస్టం పై హ్యాండ్స్ ఆన్ ట్రైనింగ్ ఇవ్వాలని, ఈ కొత్త సిస్టం ద్వారా నిర్మాణదారులకు ఒకే చోట త్వరితగతిన అనుమతులు పొందే అవకాశం ఉందని అన్నారు. బిల్డ్ నౌ పై ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని కోరారు.సిసిపి శ్రీనివాస్ మాట్లాడుతూ... బిల్డ్ నౌ స్క్రూటిని సిస్టం ద్వారా నిర్మాణాలకు సంబంధించి పలు సమస్యలు వేగవంతంగా పరిష్కారం కాగలవని తెలిపారు. బిల్డ్ నౌ శిక్షణ కార్యక్రమం మార్చి 09 వ తేదీ వరకు ప్రతిరోజు రోజు రెండు సెషన్ లలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు 10 తేదీ నుండి ఈ కార్యక్రమం ప్రారంభం అయ్యే అవకాశం ఉందని. ఇట్టి శిక్షణ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం శిక్షణ కార్యక్రమంలో బిల్డ్ నౌ డి.సి.ఆర్ వ్యవస్థ పై ప్రాక్టికల్ శిక్షణ ఇవ్వడంతో పాటు భవన అనుమతుల ప్రక్రియలో క్రియేషన్ ఆఫ్ టెంపులేట్స్, లేయర్లు, వివిధ ఎంటిటి లను రూపొందించడం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ శివకుమార్ నాయుడు, జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్, అడిషనల్ సిసిపి లు గంగాధర్, ప్రదీప్, అర్కిటెక్ట్ లు, ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## సోమేశ్వర్ ఘాట్ వద్ద పుణ్య స్నానాలు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మహాశివరాత్రి పర్వదినంతో ప్రయాగ్‌రాజ్ మహాకుంభ మేళా ముగియనుండటంతో కుంభమేళాకు మౌలాలి నుంచి పలువురు భక్తులు తరలి వెళ్లి స్నానం ఆచరించారు. భక్తులు తాకిడి ఎక్కువగా ఉండటంతో సోమేశ్వర్ ఘాట్ వద్ద పుణ్య స్నానాలు ఆచరించామని వంశీ ముది రాజ్, సత్యనారాయణ, శర్మ తెలిపారు

NOTICE
IN THE COURT OF THE HON'BLE 1STJUNIOR CIVIL JUDGE : CITY CIVIL COURT: SECUNDERABAD.
O. S.NO: 150 OF 2025.
BETWEEN;
SMT.MANU DHARA & 2 OTHERS .... PLAINTIFFS.
AND.
THE TAHASIDAR SECUNDERABAD MANDAL & ANOTHER ...DEFENDENTS.
TO .
ALL CONCERNED ...DEFENDANT NO .2.
Please take notice that the plaintiffs are filed above said suit for declaration for the plaintiffs as class-1 legal heirs of deceased : GANESH DHARA WHO DIEDON ON: 28-05-2022.IS THE HUSBAND OF PLAINTIFF NO.1 & FATHER OF PLAINTIFF'S NO.2 & 3.
As such the above matter is posted on 18-03-2025 in the above said court. If any person or persons are having any objections to appear before court with personally or with an advocate with relevant documents.
If not come forward the court will heard and made ex-party and passed necessary orders.
BY ORDER OF THE COURT.
M/S.B.VENURAJ YADAV,
P.ANANTHAIAH,
T. RADHA KRISHNA,
B.PRANAY ADITYA, ADV'S
VILLA NO.45, KEERTHI-HOMES,
BOERAMPET, DGM MARKET,
MEDCHAL-MALKAJGIRI: DIST.
98481753811, 9849860185.

సూర్య
www.suryaa.com



## గీతంలో 'పట్టణ స్థిరత్వానికి మూలస్థంభాలు'పై అధ్యాపక శిక్షణ

### ఆర్కిటెక్చర్ కౌన్సిల్ (సీవోఏ) సౌజన్యంతో నిర్వహణ.. అర్హులకు ధ్రువీకరణ పత్రాలు

హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి : కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ (సీవోఏ) సహకారంతో హైదరాబాద్ లోని గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ (జీఎస్ఏ), 'పట్టణ స్థిరత్వానికి మూలస్థంభాలు'పై అధ్యాపక శిక్షణా కార్యక్రమాన్ని (టీటీపీ) మార్చి 17 నుంచి 21వ తేదీ వరకు నిర్వహించనుంది. ఇది నేటి వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రపంచంలో స్థిరమైన పట్టణ అభివృద్ధి యొక్క కీలకమైన అవసరాన్ని పరిష్కరిస్తుందని విశ్వసిస్తున్నారు. పూణేలోని సీవోఏ–టీఆర్సీ డైరెక్టర్ ప్రొఫెసర్ జయశ్రీ దేశ్ పాండే నేతృత్వంలో, గీతం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బీ.ఎన్. కీర్తి నాయుడు ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేస్తారు .పర్యావరణ, సామాజిక, ఆర్థిక స్థిరత్వం అనే మూడు కీలక స్తంభాలపై దృష్టి సారించడం ద్వారా సమకాలీన పట్టణ సవాళ్లను పరిష్కరించడానికి అవసరమైన జ్ఞానం, సాధనాలతో విద్యావేత్తలు, భాగస్వాములను సన్నద్ధం చేయడం దీని లక్ష్యం.ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రఖ్యాత విద్యావేత్తలు, పరిశ్రమ నిపుణులు, నిర్వాహకులు, విధాన రూపకర్తలను ఒకచోట చేర్చడం ద్వారా, ఈ కార్యక్రమం భవిష్యత్ తరాలకు స్థితి స్థాపకమైన, స్థిరమైన నగరాలను సృష్టించడానికి అర్థవంతమైన చర్చలు,వినూత్న పరిష్కారాలను పెంపొందించడానికి ప్రయత్నిస్తోంది. సామాజిక, వారసత్వ, ఆర్థిక, పర్యావరణ రంగాలలో స్థిరత్వంపై విద్యా, పరిశ్రమ రంగాల నుంచి ప్రముఖ వక్తలు పాల్గొని శిక్షణ ఇవ్వనున్నారు. పట్టణ స్థిరత్వం కోసం ఉత్తమ పద్ధతులు, వ్యూహాలను అన్వేషించడానికి ఇది ఓ వేదికగా తోడ్పడనుంది. ఈ కార్యక్రమ సారాంశాన్ని పుస్తక రూపంలో ప్రచురించడంతో పాటు శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన వారికి ధ్రువీకరణ పత్రాలను ప్రదానం చేయనున్నారు. ఇందులో పాల్గొనాలనే ఆసక్తి ఉన్నవారు మార్చి 11వ తేదీలోగా గూగుల్ ఫారమ్ ద్వారా పేర్లు నమోదు చేసుకోవాలి. రిజిస్ట్రేషన్ ఫీజు, ఇతర వివరాల కోసం కార్యక్రమ సమన్వయకర్తలు 9704 072 387, 9949 807 144లను సంప్రదించాలి, లేదా kbogadi@gitam.edu / gvaddipa@gitam.edu కు ఈ–మెయిల్ చేయాలి.

# ముందస్తు అడ్మిషన్ల ప్రక్రియను అరికట్టాలి




హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : మంగళవారం హిమాయత్ నగర్, సత్యనారాయణ రెడ్డి భవన్ లో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థలు ఎటువంటి ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్నారు, ముక్యంగా నారాయణ, శ్రీచైతన్య, శ్రీ వశిష్ట ఇతర కార్పోరేట్ విద్యాసంస్థలు ఇష్టానుసారంగా విద్యార్థులను, విద్యార్థి తల్లిదండ్రులను మభ్య పెడుతూ ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్నారు, ఈ ప్రక్రియను అఖిల భారత విద్యార్థి సమాఖ్య తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1500 ప్రైవేట్, కార్పోరేట్ జూనియర్ కళాశాలలు ఉన్నాయి, దాదాపు ప్రతి సంవత్సరం 4 నుండి 5 లక్షల మంది విద్యార్థులు ఇంటర్ కళాశాలలో చేరుతున్నారు, కేవలం 500 పై చిలుకు ఉన్న కార్పోరేట్ కళాశాలలు మొత్తం విద్యార్థులను తమ కళాశాలలో చేర్చుకోవడానికి ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్నాయి, ముఖ్యంగా శ్రీ చైతన్య, నారాయణ, శ్రీ వశిష్ఠ రాష్ట్ర వ్యాప్తంగా ఏజెంట్లను, మరియు పీఆర్వో లను, నిరుద్యోగ యువతను పెట్టుకొని, వివిధ ఆకర్షణీయమైన ప్రకటనలతో, రాయితీల పేరుతో , ముందస్తు అడ్మిషన్లు చేస్తున్నారు, ఇంటర్ విద్యాశాఖ అధికారులు చోద్యం చూస్తున్నారు, కనీసం వారిని నివారించే ప్రయత్నం కూడా చేయడం లేదు, కావున ఇంటర్ నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న కార్పోరేట్ విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేసి, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకి పంపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది, లేని యెడల ఆయా విద్యాసంస్థలపై ప్రత్యక్ష ఆందోళనలు చేపడుతామని హెచ్చరించడం జరిగింది.ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్న శ్రీ చైతన్య, నారాయణ, శ్రీ వశిష్ఠ కి సంబందించిన వారిని విద్యార్థి తల్లిదండ్రులు తరిమి కొట్టాలని, ఏఐఎస్ఎఫ్ నాయకత్వం కూడా ఎక్కడికక్కడ అడ్డుకుంటాం అని తెలియజేయడం జరిగింది. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి గ్యార నరేష్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఫీజుల నియంత్రణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి, విద్యావ్యాపారాన్ని అడ్డుకొని విద్యార్థులకు న్యాయం చేయాలనీ డిమాండ్ చేయడం జరిగింది, ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలు డొనేషన్ల పేరుతో లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారు,వాటిని అడ్డుకొని ,ఉన్నత విద్యామండలి "బి" కేటగిరి సీట్లను కౌన్సెలింగ్ ప్రక్రియ ద్వారా భర్తీ చేయాలని కోరడం జరిగింది. సామిడి వంశవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యాసంవత్సరం ప్రారంభం కాకముందే విద్యావ్యాపారాన్ని చేస్తున్న కార్పోరేట్ విద్యాసంస్థల్లో విద్యార్థి తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించవద్దని కోరడం జరిగింది.
ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు హరీష్, లెనిన్, అరుణ్, అశ్విన్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో అత్యాధునిక 'ఆర్టిస్ జీ క్యాత్ ల్యాబ్' ప్రారంభం



హైదరాబాద్,మేజర్ న్యూస్: బంజారా హిల్స్‌లోని రెనోవా సెంచరీ హాస్పిటల్స్‌లో అత్యాధునిక 'ఆర్టిస్ జీ ఫ్లోర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ క్యాత్ ల్యాబ్' ప్రారంభమైంది. ఆసుపత్రి యాజమాన్యం ఈ ల్యాబ్‌ను ఒక రోగి చేతుల మీదుగా ప్రారంభించడం విశేషం.ఈ సాంకేతికత గుండె సంబంధిత వ్యాధులను ఖచ్చితంగా నిర్ధారించేందుకు, సమర్ధవంతమైన చికిత్స అందించేందుకు సహాయపడుతుంది. 3%ణ% ఇమేజింగ్, %ాజు% (ఆప్టికల్ కోహెరెన్స్ టోమోగ్రఫీ) వంటి అధునాతన పద్ధతులతో, రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించనున్నారు.రెనోవా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ఛైర్మన్ డాక్టర్ బి.కె.ఎస్. శాస్త్రి మాట్లాడుతూ, గుండె శస్త్రచికిత్సల్లో సాంకేతికతను వినియోగించడం ద్వారా ఓపెన్ సర్జరీల అవసరం తగ్గిపోతోందని పేర్కొన్నారు. ఆర్టిస్ జీ క్యాత్ ల్యాబ్' ప్రయోజనాలు ఇవీ..'ఆర్టిస్ జీ ఫ్లోర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ క్యాత్ ల్యాబ్' ప్రయోజనాలను వివరిస్తూ, ఇది ప్రతి చిన్న విషయాన్ని కూడా వివరంగా చూపిస్తుందని డాక్టర్ బి.కె.ఎస్. శాస్త్రి అన్నారు. ప్రతి రోగికి, ప్రతి కేసులో, ప్రతిసారీ నాణ్యమైన చిత్రాలను అందిస్తుందని వెల్లడించారు. దీనివల్ల, శస్త్రచికిత్స సమయంలో ఖచ్చితమైన నిర్ణయం తీసుకునే వీలవుతుందని వివరించారు. ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ అయినా, ఇంటర్వెన్షనల్ న్యూరోరేడియాలజీ అయినా, 'ఆర్టిస్ జీ' అన్ని విధాలుగా సరళంగా ఉంటుందని, రోగి వ్యక్తిగత అవసరానికి అనుగుణంగా మార్చుకోవచ్చని వెల్లడించారు. ఈ తరహా అధునిక చికిత్స ద్వారా ప్రతి వ్యక్తి శారీరక ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా మానసిక ఆరోగ్య సంరక్షణను కూడా పొందుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో డాక్టర్ నిర్మల్ కుమార్, సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్, డైరెక్టర్, క్లినికల్ కార్డియాలజీ, డాక్టర్ కె.వి. రాజశేఖర రావు, డైరెక్టర్ కార్డియోథొరాసిక్ %ఉ% హార్ట్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జరీ, డాక్టర్ సయ్యద్ అక్రమ్ అలీ, సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్, డైరెక్టర్ ఇంటెన్సివ్ కరోనరీ కేర్, డాక్టర్ నరేష్ కుమార్, సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్, డైరెక్టర్ క్యాథ్ ల్యాబ్, డాక్టర్ అంజని కిరణ్మయి, ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్, డాక్టర్ మల్లంపాటి సమీర్, కన్సల్టెంట్ కార్డియోథొరాసిక్ సర్జన్, డాక్టర్ ఉషారాణి, కన్సల్టెంట్ కార్డియాక్ అనస్థటిస్ట్ అనస్థీషియా, శ్రీ రవీంద్రనాథ్ గరగ, రెనోవా గ్రూప్ అఫ్ హాస్పిటల్స్, శ్రీ కృష్ణ,, రెనోవా సెంచరీ హాస్పిటల్స్ లతో పాటూ పలువురు వైద్యులు, వైద్యేతర సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు పలువురు ప్రముఖ కార్డియాలజిస్టులు, వైద్యులు, ఆసుపత్రి ప్రతినిధులు పాల్గొన్నారు.

## సమావేశానికి తరలివచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

మంచాల, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 25) : ఈ నెల 24న నగరంలో జరిగిన ఎంఆర్పీఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుండి తరలివచ్చి సమావేశాన్ని జయప్రదం చేసిన మండల అధ్యక్షులకు, జిల్లా నాయకులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షుడు పల్లాటి సుధాకర్ తెలిపారు.

## ఘనంగా 23వ ప్లానెట్ జిమ్ వార్షికోత్సవ వేడుకలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి ప్లానెట్ ఫిట్నెస్ జిమ్ స్థాపించిన 23 సం.లు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం రోజున జిమ్‌లో కేక్ కట్ చేసి జిమ్ మెంబర్‌ల నడుమ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిమ్ వ్యవస్థాపకులు నాలుగూరి అరుణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ మనిషి మానసిక వత్తిళ్లకు దూరమవ్వడని, మంచి ఆరోగ్యంగా ఉండాలంటే ఈ రోజుల్లో వ్యాయామం తప్పనిసరి అని అన్నారు. మా జిమ్‌లో మంచి అనుభవజ్ఞులైన జిమ్ కోచ్‌లతో జిమ్‌కు వచ్చే ప్రతి మెంబర్‌కు మంచి శిక్షణను అందిస్తున్నామని తెలిపారు.



## శివలింగం త్రిమూర్తుల ప్రతీకాత్మకమే!! – డాక్టర్ పి.లలితవాణి



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : మహాశివరాత్రి ఎందుకు చేసుకుంటారో ఆధ్యాత్మికవేత్త డాక్టర్ పి..లలితవాణి మేజర్‌న్యూస్ కు వివరించారు. మహాశివరాత్రి విశిష్టత ఆధ్యాత్మికవేత్త డా. పి. లలిత వాణి వ మాటల్లోనే ... అర్థరాత్రి దాదాపు 12గంటల వేళలో లింగోద్భవం జ.రిగింది. ఆ సందర్భంగా మహాశివరాత్రి జరుపుకుంటారు. శివుడు కాలకూట విషాన్ని మ్రింగిన రోజును మహాశివరాత్రిగా జరుపుకుంటారు కొందరు. ఆ విషజ్వాలల వేడి కి తట్టుకోవడానికి నిరంతరం శివలింగానికి అభిషేకం చేస్తూనే ఉంటారు.ఆ మరుసటి రోజు ఆలయాలలో తప్పనిసరిగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం జరిపిస్తారుభక్తులందరూ ఉపవాస దీక్షను పడ్తారు. అలాగే తెల్లవార్ల జాగారం చేస్తారు. ఈ జాగారం చేసే భక్తులు ఆలయాల్లో ఉండి శివభజన చేస్తారు. తెల్లవారి సూర్యదర్శనం అయ్యాక ఉపాసవాస దీక్షను విరమిస్తారు. మరుసటి రోజు అలాగే ఆనాటి పగలు కూడా పడుకోరు. చుక్కలు చూసాక నిద్రిసార్తు. శివుణ్ని ప్రతి భక్తుడు లింగాకారంలోనే పూజిస్తాడు. లింగంలో పైభాగంలో బ్రహ్మదేవుడు, మధ్యభాగంలో మహావిష్ణువు, మూలంలో పరమశివుడు ...ఇలాత్రిమర్తులు కల్పిన రూపమే లింగం . అంతేకాదు శివుడు అర్థనార్శ్వీరుడు కనుక లింగం కాదాపార్వతీపరమేశ్వరాత్మకమే! శవుని కొలిచిన వారికి కైలాసప్రాప్తితథ్యం!!

IN THE COURT OF THE HON'BLE
PRL. SENIOR CIVIL JUDGE,
RANGA REDDY DIST., AT
L.B.NAGAR
O.S. No. 106 OF 2025
BETWEEN:
1. Somdath Agarwal S/o. Late. Pirumal a/a. 80 years, Occ: Nil, R/o. H.N0.3-15/1, Hanuman nagar, Chaitanyapuri, Hyderabad, Reddy Dist., 2. Ashok Kumar Agarwal S/o. Somdath Agarwal a/a. 51 years, Occ: Pvt-service, R/o. H.N0.3-15/1, Hanuman nagar, Chaitanyapuri, Hyderabad, Reddy Dist., 3. Gopal Agarwal S/o. Somdath Agarwal a/a. 49 years, Occ: Pvt-service, R/o. H.N0.3-15/1, Hanuman nagar, Chaitanyapuri, Hyderabad, Reddy Dist, 4. Deepak Kumar Agarwal S/o. Somdath Agarwal a/a. 44 years, Occ: Pvt-servicc, R/o. H.N0.3-15/1, Hanuman nagar, Chaitanyapuri, Hyderabad, Reddy Dist., ...Plaintiffs
AND
1. All Concerned
2 M.R.0, Mandal Revenue Office, Saroor nagar, Ranga Reddy Dist.
... Defendants
The above Suit filed by the plaintiffs for declaration legal heirs of deceased GYARSIBAI AGARWAL, And the said case is posted to 25-3-2024, if any body having any objections appears & counter if any by 10-30 A.M. Before above said Hon'ble court on the said date, otherwise matter will be decided Exparty.
(BY ORDER OF THE COURT)
M/S. A.VENUGOPAL ADVOCATES
OFF: 18-79/A,V.V.COMPLEX CHAITANYAPURI X-ROAD, DILSUKH NAGAR, HYDERABAD.
CELL:9848958436

IN THE COURT OF THE PRINCIPAL
SENIOR CIVIL JUDGE, MALKAJGIRI,
MEDCHAL-MALKAJGIRI DISTRICT,
AT:KUSHAIGUDA
O.S. No. 119 of 2025.
Between:
1. Smt. Srikurmam Swarajya Lakshmi,@ S.S.Laxmi, W/o. Late. Srikurmam Venkata Narasaiah, Aged 76 years, Occ: House wife, R/o. H.No. 20-5, Gautham Nagar, Near BHEGAS School, Gautham Nagar, Malkajgiri, Medchal-malkajgiri District, 500 047. Aadhaar No. 7649 8677 1873. 2. Sri. Srikurmam Raghuram, S/o. Late. Srikurmam Venkata Narasaiah, Aged 58 years, Occ: Retired Employee, R/o. Flat No. 301, Spectra Apartments, Plot No. 388, 389, Street No.34, Defence Colony, Sainikpuri, Hyderabad 500 094. Aadhaar No. 8690 8628 9292. 3. Sri. Srikurmam Venkateshwar Rao, S/o. Late. Srikurmam Venkata Narasaiah, Aged 55 years, Occ: Self Employed, R/o. Flat No. 303, H.No. 3-6-261, Tirumala Dulux, Apts., Old MLA Quarters Road, behing Aggarwal Eye Hospital, Himayathnagar, Hyderabad - 500 029. Aadhaar No. 5683 1946 7114. 4. Sri. K.Anudeep Reddy S/o. Late Sri. K. Dayakar Reddy, Aged 35 years, Occ: Private service, R/o. 11-506/502/A1, Balraj Reddy Nagar, Nagaram Village, Keesara Mandal, Medchal -Malkajgiri District, T.S. 500 083. Aadhaar No.5081 4311 5428. 5. Smt. K.Anusha D/o. Late Sri. K.Dayakar Reddy, W/o. K.Shailender Reddy, Aged 33 years, Occ: House wife, R/o. 11-506/502/A1, Balraj Reddy Nagar, Nagaram Village, Keesara Mandal, Medchal-Malkajgiri District, T.S. 500 083. Aadhaar No.8830 9553 2143. ...Plaintiffs.
AND
1. All Concerned.
2. The Tahasildar / MRO, Malkajgiri Mandal. At Malkajgiri, M & M District. ..Defendants.
To,
All concerned.
NOTICE
All the concerned are put to notice that the above named Plaintiffs have filed the above suit in the above court, seeking to declare their status as legal heirs of Late. Sri. Srikurmam Venkata Narasaiah S/o. B Late Sri. S.S.Raghavaiah. The said suit is posted to 08-04-2025. Anybody who has any objection or claim in this regard may appear before the above court on the said day at 10.30 A.M., either in person or through his counsel and represent the same, failing which the matter will be decided as per law. Hence this notice.
//By order of the Court//
D, JAWAHARLAL, V.SWAPNA.
ADVOCATES.
H.No. 10-1-98/10, Road No.2,
Bhagyanagar Colony, Lingojiguda,
Hyderabad, 500 035.
Mobile : 9391017101.

# నియోకవర్గంలోని ప్రతి కాలనీకి సీసీ రోడ్డు నిర్మాణమే లక్ష్యం

## కొండాపూర్‌లో సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్లు శంకుస్థాపన







శేరిలింగంపల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణమే లక్ష్యంగా పనులు చేపడుతున్నట్లు పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ తెలిపారు.మంగళవారం నియోజకరవర్గం పరిధిలోని శేరిలింగంపల్లి డివిజన్ లో భాగ్య లక్ష్మీ నగర్ ఫేస్ 2, ఆలింద్ కాలనీలలో రూ. 65 లక్షలతో, కొండాపూర్ డివిజన్ పరిధిలోని మార్తాండ్ నగర్, ప్రేమ్ నగర్ బ్లాక్ కాలనీలలో రూ. 65 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్డు పనులకు ఆయా డివిజన్ ల కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్,హమీద్ పటేల్ స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన చేశారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృాఎద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకుశక్తివంచన లేకుండా కృాఎషి చేస్తానని ఆయన తెలిపారు. నియోజవకర్గంలో యూజీడీ పనులను పూర్తి చేసిన కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్నారు. అభివృాఎద్ధి పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గాంధీ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు డిఈ ఆనంద్, ఏఈ భాస్కర్, డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపాల్ యాదవ్, పద్మరావు, అలింద్ ఎంప్లాయిస్ హోసింగ్ కాలనీ ప్రెసిడెంట్ సత్యనారాయణ, భాగ్యనగర్ ప్రెసిడెంట్ మోహన్ ప్రసాద్, అలింద్ సొసైటీ సెక్రటరీ సత్యం, ట్రెజరర్ ప్రకాష్, రామ్ రెడ్డి, సాయి రెడ్డి, రంగారావు, కిషోర్, చందు, వెంకటేశ్వర్ రావు, వెంకటేశ్వరా రెడ్డి శర్మ, చిన్ని సత్యనారాయణ, నాగేశ్వర్ రావు, ఖయుమ్, శ్రీనివాస్, భాగ్యనగర్ ఫేస్ 2 సెక్రటరీ పద్మారెడ్డి, సెక్రటరీ సూర్య జనార్దన్, మల్లేష్, నటరాజ్, జగన్నాథ్ రావు, నాగేశ్వర్ రావు, ఈశ్వర్ రావు, శ్రీధర్, బాలకృాష్ణ, సాయి రెడ్డి, ముస్తఫా, అశ్విన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నెహ్రూనగర్‌లో యుజీడీ నిర్మాణాన్ని పొడిగించాలి : సుధాకర్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని నెహ్రూనగర్ లో నూతనంగా చేపడుతున్న అండర్ గ్రౌండ్ పనులను మరో 15 మీటర్లు వరకూ పొడిగిం చాలని కాలనీ ప్రెసిడెంట్ సుధాకర్ కోరారు. ఈ మేరకు మంగళవారం ఆయన, బీఆర్ఎస్ నాయకులు గౌలీకర్ శైలేంధర్, గౌలీకర్ దినేష్ కుమార్, నవాబ్ ల సహకారంతో మల్కాజిగి రి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసి కోరా రు. ఇప్పటికే నెహ్రూనగర్ కాలనీలో రూ 18 లక్షల అంచనా వ్యయంతో 230 మీటర్ల వరకు భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను చేపట్టారని చెప్పారు. మరో 15 మీటర్లు వరకూ యుజీడీ పొడిగిస్తే కాలనీలో డ్రైనేజీ సమస్య పూర్తిగా తీరిపోతుందని సుధాకర్, ఎమ్మెల్యేకు తెలియజేశారు. దీనికి స్పందించి న ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి, వెంటనే డీఇ మహేష్ కు ఫోన్ చేసి డ్రైనేజీ నిర్మాణ పను లు పొడిగించాలని ఆదేశించారు. ఈ కార్య క్రమంలో సురేష్ తదితరులు పాల్గొన్నారు

# హలీం విక్రయదారులతో అధికారుల సమావేశం




చందానగర్,మేజర్ న్యూస్ : జోనల్ కమీషనర్ ఆదేశాల మేరకు వివిధ సర్కిళ్లకు చెందిన శేరిలింగంపల్లి జోన్ లోని హలీం విక్రయదారులతో మంగళవారం సమావేశాన్ని ఏర్పాటు నిర్వహించారు.ఈ సందర్బంగా హలీం తయారీలో తీసుకోవాల్సిన పరిశుభ్రత చర్యలు, జాగ్రత్తలు వాటిని సజావుగా పంపిణీ చేయడంపై వివరించారు.ఈ సమావేశంలో డా.విల్సన్ డిడి పశువైద్యాధికారి అబ్దుల్ బాసిత్ వెటర్నరీ ఆఫీసర్, అలాగే అన్ని సర్కిల్ల అసిస్టెంట్ సిటీ ప్లనర్స్ అన్ని సర్కిల అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్లు, ఫుడ్ సేఫ్టీ అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలకు సుఖశాంతులు కలిగించాలి

### డాక్టర్ కోట నీలిమ



అమీర్ పేట,మేజర్ న్యూస్: ప్రజలందరికీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి,సనత్ నగర్ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ శివరాత్రి శుభాకాంక్షలను తెలియజేశారు.మంగళవారం ఆమె మాట్లాడుతూ ప్రజలకు శివుడు సుఖశాంతులు కలిగించాలని ప్రార్థిస్తున్నానని చెప్పారు.ఆయన తన మూడో కంటితో ప్రపంచాన్ని కాపాడుతున్నారన్నారు.రాష్ట్ర ప్రజలందరికీ ధర్మబద్ధమైన జీవనం నొసగాలని కాంక్షించారు.భక్తిశ్రద్ధలతో శివరాత్రి వేడుకలను చేసుకోవాలని కోరారు.



ఖైరతాబాద్ నియోజకవర్గంలోని కే.ఎల్. మాల్ అమీర్ పేట్ రోడ్, పంజాగుట్ట లో న్యూ సత్యనారాయణ మిఠాయి భండార్, బేకరీ ని ప్రారంభించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే పి విజయ రెడ్డి. జూబ్లీహిల్స్/ మేజర్ న్యూస్

# శివరాత్రి శుభాకాంక్షలు

## తెలిపిన బీఆర్ఎస్ నాయకులు రవీందర్ యాదవ్



మియాపూర్,మేజర్ న్యూస్ : మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శేరిలింగంపల్లి ప్రజలకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రవీందర్ యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. శివరాత్రి రోజున భక్తి శ్రద్ధలతో శివనామం జపిస్తూ చేపట్టే ఉపవాస దీక్షలు, రాత్రి జాగరణ, పూజలు అభిషేకాలు వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రతి ఒక్కరిలో ఆత్మశుద్ధిని, పరివర్తనను కలిగిస్తాయని సిఎం అన్నారు. ప్రజలు భక్తిశ్రద్ధలతో శివరాత్రి పండుగను జరుపుకోవాలని కోరారు. మహాశివుని కరుణాకటాకాలు ప్రజలందరిపై ఉండాలని అన్నారు.లయకారునిగా, అర్ధనారీశ్వరునిగా, హిందువులు కొలిచే ఆ మహదేవుని దీవెనలతో అందరి జీవితాలు సుభిక్షంగా వర్ధిల్లాలని రవీందర్ యాదవ్ ఆకాంక్షించారు .

## ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు





హయత్ నగర్, మేజర్ న్యూస్: మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని మంగళవారం చండూరు మున్సిపాలిటీ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ గౌడ్, మాజీ సర్పంచ్ నల్లగా అంటే మల్లేష్ హైదరాబాదులో కలిసి ప్రత్యేక కృాఎతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గం కంటిచూపు సమస్యతో ఎవరు బాధపడకూడదు అని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఉచిత కంటి వైద్య శిక్షించాలని ఏర్పాటు చేశారని తెలిపారు. ఫిబ్రవరి 23న మూడో విడత వైద్య శిబిరాలు ఏర్పాటులో భాగంగా చండూరు మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని, 410 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా, 132 మందికి ఆపరేషన్లు పూర్తి చేశారని చెప్పారు. ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన రాజగోపాల్ రెడ్డి, కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్ కోమటిరెడ్డి లక్ష్మి, వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నా శంకర హాస్పిటల్ యాజమాన్యానికి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో రెండవ రోజు ఆకట్టుకున్న పినాకపాణి శర్మ ప్రవచనం









వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురం భక్త సమాజం – శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం వైదేహినగర్ వారి సంయుక్త ఆధ్వర్యంలో మహా శివరాత్రి సందర్భంగా రెండవ రోజు నిర్వహించిన రుద్రాభిషేకము – వైభవము ప్రవచనము ఆహుతులను ఎంతగానో ఆకట్టుకుంది. రెండు రోజుల ప్రవచనం కార్యక్రమం అద్భుతంగా సాగిందని భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రవచన కార్యక్రమాన్ని వీక్షించి సంతోషం వ్యక్తం చేశారని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ప్రవచన కర్త శ్రీ చెరువు హరి పినాకపాణి శర్మను నిర్వాహకులు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు.

# పెబ్బేరు గోదామును తగలబెట్టిన దోషులను గుర్తించండి

- తెలంగాణ డీజీపికి రాచాల ఫిర్యాదు
- గన్నీ బ్యాగులను మాయం చేసేందుకే అగ్ని ప్రమాదం డ్రామా?
- ప్రమాదం జరిగి 11 నెలలు కావస్తున్నా నేరస్తులను పట్టుకోని పెబ్బేరు పోలీసులు
- బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : వనపర్తి జిల్లా పెబ్బేరు మార్కెట్ యార్డు గోదాంలో జరిగిన అగ్ని ప్రమాదంపై విచారణ వేగవంతం చేసి దోషులను గుర్తించాలని తెలంగాణ డిజిపి డాక్టర్ జితేందర్ గారికి బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

ఈమేరకు మంగళవారం హైదరాబాద్ లక్డికాపూల్ లోని డీజీపి కార్యాలయంలో ఆయనను కలిసి అగ్నిప్రమాద ఘటనపై ఫిర్యాదు చేశారు.

అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ 01.04.2024న వనపర్తి జిల్లా పెబ్బేరు మార్కెట్ యార్డు గోదాంలో జరిగిన అగ్ని ప్రమాదంలో రూ.10 కోట్లకు పైగా విలువ చేసే 12.94 లక్షల గన్నీ బ్యాగులు ధ్వంసమైన ఘటనపై పెబ్బేరు పోలీసులు ఇప్పటివరకు ఎరివంటి చర్య తీసుకోవడం లేదని అన్నారు. ఈ సంఘటన మౌలిక సదుపాయాలపై కూడా తీవ్ర ప్రభావం చూపిందని, మూడు గోదాములు సైతం నిరుపయోగంగా మారాయని, వాటి విలువ దాదాపు రూ.10 కోట్లకు పైగానే ఉంటుందన్నారు.

ఎఫ్ఐఆర్ నమోదైనప్పటికీ, విచారణ ముగింపునకు రాకపోవడం, నెలల తరబడి ఛార్జ్‌షీటు దాఖలు చేయకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని, ముఖ్యమైన ఆర్థిక మరియు ప్రజా ప్రయోజనాల దృష్ట్యా, బాధ్యులపై ఛార్జ్ షీట్ మరియు అవసరమైన చట్టపరమైన చర్యలను త్వరగా దాఖలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అగ్ని ప్రమాదానికి ముందు గోనె సంచులలో గణనీయమైన భాగాన్ని దుర్వినియోగం చేసి ఉండవచ్చని నివేదికలు సూచిస్తున్నాయని, మరియు రికార్డులను ధ్వంసం చేయడానికి మరియు బీమాను మోసపూరితంగా క్లెయిమ్ చేయడానికి అగ్నిప్రమాదం జరిగిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు. విద్యుత్ కనెక్షన్ లేకపోవడం వల్ల ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ జరిగే అవకాశం లేదని, ఇది ఉద్దేశపూర్వకంగా కాల్పులు జరిపినట్లుగా పలు అనుమానాలకు తావిస్తుందన్నారు.

అందుబాటులో సాక్ష్యాధారాలు ఉన్నప్పటికీ, దర్యాప్తు ఎటువంటి నిర్దిష్ట అరెస్టులకు దారితీయలేదని, చర్యలో సాధ్యమయ్యే జాప్యం గురించి ఆందోళనలు లేవనెత్తుతున్నాయన్నారు.

న్యాయాన్ని నిర్ధారించడానికి మరియు సాక్ష్యాలను తారుమారు చేయకుండా నిరోధించడానికి ఛార్జిషీటును తక్షణమే దాఖలు చేయడం అత్యవసరమని పేర్కొన్నారు. జిల్లా సరఫరా అధికారి (డిఎస్ ఓ) సంఘటన జరగడానికి కొద్ది రోజుల ముందు సెలవుపై వెళ్లారని, పౌరసరఫరాల సంస్థ వనపర్తి ఇంచార్జి జిల్లా మేనేజర్ కూడా ఆ అధికారేనని, ఈ విషయంపై మరింత లోతుగా విచారణ చేయవలసిందిగా డీజీపీని కోరినట్లు తెలిపారు. అగ్నిప్రమాదానికి ముందు మరియు తరువాత ఆర్థిక జరిగిన లావాదేవీలు, బీమా క్లెయిమ్‌లు మరియు స్టాక్ మూవ్‌మెంట్ రికార్డులతో సహా అన్ని అంశాలపై సమగ్రమైన మరియు నిష్పక్షపాత దర్యాప్తును జరిపి, గన్నీ బ్యాగ్‌ల దుర్వినియోగం మరియు అగ్నిప్రమాదానికి ముందు వాటిని విక్రయించారా అనే దానిపై దర్యాప్తు చేస్తే అసలు నిజాలు బయటకు వస్తాయన్నారు. మా ఫిర్యాదుపై డిజిపి సానుకూలంగా స్పందించారని, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, న్యాయపరంగా పటిష్టమైన విచారణ జరిపి జాప్యం లేకుండా చార్జిషీట్ దాఖలు చేసి చర్యలు తీసుకుంటారన్న నమ్మకం తమకుందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి వజాగౌని వెంకటన్న గౌడ్, డాక్టర్ అశోక్, ఆర్టీఐ విభాగం అధ్యక్షులు గుర్రం రాఘవేందర్, నాయకులు దేవర శివ, చంద్రయ్య, గౌతమ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక వ్యాసాలు 'పరమపథం' ఆవిష్కరణ..



ముషీరాబాద్/రవీంద్రభారతి, మేజర్‌న్యూస్ః డాక్టర్. పులివర్తి కృష్ణమూర్తి రచించిన 'పరమపథం' ఆధ్యాత్మిక వ్యాసాల పుస్తకావిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమం డా.కేవీ రమణాచారి క్యాంపు కార్యాలయంలో(మాసబ్‌ట్యాంక్) ఆవిష్కరించారు. పుస్తకాన్ని డా.కేవీ రమణాచారి(రిటైర్డ్ ఐఏఎస్) ఆవిష్కరించారు. పరమపథంలో నడవాలనేదే ఈ పుస్తక పరమార్ధమని డా.కేవీ అన్నారు. 54వ్యాసల పుస్తకం ఓంకారాన్ని, దైవాన్ని సూచిస్తుందన్నారు. 2005లో ప్రథమసంపుటి వచ్చిందని, ఇది ద్వితీయ సంపుటి అన్నారు. యువతకు నైతిక వర్తన నేర్పే పుస్తకంగా ఉందన్నారు. కోరికలు తక్కువగా ఉండాలని, అప్పుడే సంతృప్తి అన్నారు. మనలో ఉన్న అరిషడ్వర్గాలను జయిస్తే దైవప్రసన్నత కలుగుతుందని, శివరాత్రికి ముందే శివుని ముఖచిత్రంతోవచ్చిన ఈ వ్యాససంకలనం మనకు ప్రసాదంలాంటిదని అన్నారు. ఈ జ్ఞానసంపదను పదిమందికి అందేలా చూడాలని కోరారు. సాత్విక భావాలతో ఆధ్యాత్మిక ప్రవచనాలు ప్రసంగాల ద్వారాను, పుస్తకాల ద్వారాను అందిస్తున్న రచయిత పులవర్తిని అభినందించారు డా.కేవీ..గుదిబండి వెంకటరెడ్డి(సభాధ్యక్షులు), వ్యాఖ్యాన కళాప్రవీణ, కవి పెద్దూరి వెంకటదాసు, కవి ఎన్వీ రఘువీర్‌ప్రతాప్, పొత్తూరి జయలక్ష్మి(పుస్తకపరిచయం) అతిథులుగా పాల్గొన్నారు. గాయని దమయంతి భక్తిగీతాలను ఆలపించారు. సాహితీకిరణం సంస్థ వ్యవస్థాపకులు పొత్తూరి సుబ్బారావు, పొత్తూరి జయలక్ష్మి, వీవీరాఘవరెడ్డి(సలహాదారులు) ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసారు.



సమీక్ష : నూతనంగా బాధ్యతలు తీసుకున్న డీఎంసీ రామానుజ రెడ్డిని ముషీ రాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, బీఆర్ఎస్‌నేత ముఠాజయసింహా, బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు. రంజాన్ ఈద్‌ను పురస్కరించుకుని ఎమ్మెల్యే ముఠా గోపాల్ వివిధ డిపార్ట్ మెంట్స్‌కుచెందినఅధికారులతోసమీక్షనిర్వహించారు. -ముషీరాబాద్, మేజర్‌న్యూస్

## కెపి.హెచ్.బి పోలీస్ స్టేషన్ నూతన సిఐకి శుభాకాంక్షలు తెలిపిన కూన సత్యం గౌడ్




కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కె.పి.హెచ్.బి కాలని నూతన సిఐ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన రాజశేఖర్ రెడ్డి ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూన సత్యం గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి పుష్ప గుచ్ఛం తో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కె.పి.హెచ్.బి కాలని పిఎస్ పరిధిలో శాంతి భద్రతలు కాపాడటం లో సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో కూన సాయి తేజ గౌడ్ పాల్గొన్నారు.

### జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్‌గా మహాలక్ష్మి రామన్ గౌడ్



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ అధికారిక నియామక పత్రాన్ని మేయర్ గద్వాల విజయ లక్ష్మి నుంచి అందు కున్నారు. మంగళ వారం మేయర్ కార్యాల యంలో జరిగిన ఈ కార్య క్రమంలో మాట్లాడు తూ... కాంగ్రెస్ పార్టీ తరపున స్టాండింగ్ కమిటీ మెంబర్ గా ఎన్నిక కావడం ఆనందంగా ఉందన్నారు. దీని ద్వారా డివిజన్ కు మరింతగా సేవ చేసే అదృష్టం దక్కిందని అన్నారు. తన డివిజన్ ను జీఎంహెచ్సి మరిన్ని నిధులతో అభివృద్ధి చేస్తానని తెలిపారు. తనకు ఈ అవకాశాన్ని కల్పించన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన దరఖాస్తుల వెరిఫికేషన్ పూర్తి చెయ్యాలి

- జిహెచ్ఎంసి కమిషనర్ ఇలాంబర్తికి కార్పొరేటర్ శ్రవణ్ వినతి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన స్కీంకు చేసుకున్న దరఖా స్తులను వెరిఫికేషన్స్ పూర్తి చేసి సంబంధిత జిల్లా కలెక్టర్‌కు పంపాలని మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ కోరారు. ఆధార్ కార్డులో హైదరాబాద్ అని ఉన్నవారి అప్లికేషన్స్ హైద రాబాద్ కలెక్టర్ వద్ద ఆగిపో యాయని, వాటిని సమన్వయం చేసుకోవాలని ఆయన, అధికా రులను కోరారు. కేంద్ర ప్రభుత్వం స్కిల్డ్ లేబర్ కోసం పెట్టిన స్కీమ్స్, రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల వారికి దూరం అవుతున్నాయని కార్పొరేటర్ శ్రవణ్ కోరారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్, దీనిపై తనకు పూర్తి నివేదిక ఇవ్వాలని అర్బన్ కమ్యూనిటీ డెవల ప్ మెంట్ అడిషనల్ కమిషనర్ చంద్రకాంత్ ను ఆదేశించారుని కార్పొరేటర్ తెలిపారు.

## కులగణన సర్వేలో సీతాఫల్‌మండి, బౌద్ధనగర్ డివిజన్లలో పర్యటించిన బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్




సీతాఫలమండి, మేజర్ న్యూస్: బీసీ కమీషన్ చైర్మన్ జి. నిరంజన్ కుల గణన సర్వేలో భాగంగా మంగళవారం రోజున బౌద్ధనగర్, సీతాఫలమండి డివిజన్లలో పర్యటించి ప్రతి ఇంటికి వెళ్లి కుల గణన సర్వే వివరాలు ప్రజల నుండి తెలుసుకొని కులగణన సర్వే కాని ఇంటికి ఏన్యుమరేటర్లను పంపి సర్వే చేయించారు. సికింద్రాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆదం సంతోష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్క కుటుంబం కుల గణన సర్వేలో పాల్గొనాలని, ఒకవేళ సర్వేలో భాగంగా అందుబాటులో లేనివారు 040 21111111 నంబర్‌కి ఫోన్ చేసి వివరాలు తెలియజేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ (మాజీ) ఉపాధ్యక్షులు ఆదాం సృజన్ కుమార్, జలంధర్ రెడ్డి, షకీల్ ఖాన్, అనిల్ కుమార్, వాయిదుద్దీన్ లడ్డు, ప్రతాప్, చక్రధర్, బబ్లు, కుద్దూస్ శేఖర్, శోభ, రాధా, కల్పన, కిరణ్, మహేష్, ప్రేమ్, బాలరాజ్, బ్రహ్మజీ, నిస్సార్, రమేష్, జనార్ధన్ పాల్గొన్నారు.

## లో- ఫ్రెజర్ నీటి సమస్యలు పరిష్కరించాలి





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజ న్ పరిధిలోని ఉల్ఫత్ నగర్, నానా హిల్స్ కాలనీలలో తాగునీటి సమస్యల పరిష్కారా నికి సత్వర చర్యలు తీసుకోవాలని స్థానిక మైనారిటీ నాయకులు కోరారు. ఉల్ఫత్ నగర్ కాలనీ అధ్యక్షుడు, బీఆర్ఎస్ మైనార్టీ సెల్ మల్కాజిగిరి సర్కిల్ ఉపాధ్యక్షుడు, నానా హిల్స్ కాలనీకు చెందిన మైనారిటీ నాయకు డు లియా సత్ ఆషం అలీ మంగళవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రిరాజశేఖర్ రెడ్డిని, జలమండలి ఎండీ అశోక్ రెడ్డిలను వేర్వేరు గా కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తమ కాలనీలకు గత ఏడాది కాలంగా లో- ఫ్రెజర్ తో తాగునీరు సరఫరా జరుగుతుండటంతో సరిపోవడం లేదన్నారు. అసలే వచ్చేది వేసవి కాలం దీనిని దృష్టిలో ఉంచుకుని నీటి ఫ్రెజర్ పెంచాలని కోరారు. దీని కోసం కాలనీలో 150 డయా పైప్ లైన్ బూస్టర్ ఏర్పాటు చేసి నీటీ సరఫరా మెరుగు పరచాలని వారు కోరారు. దీనికి జలమండలి అధికారులు సానుకూలం గా స్పందించారని మైనారిటీ నాయకులు తెలిపారు.

# సుస్థిర అభివృద్ధి సాధనలో కృత్రిమ మేధా డిజిటల్ సాంకేతికత అవసరం

**ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఇండియాలో జాతీయ సెమినార్‌లో ప్రసంగించిన పలువురు మేధావులు**

**జాతీయ సెమినార్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి**







హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి) : టెక్నాలజీ అనే పదం నిత్య నూతనమైనదని, ప్రాచీన కాలంలోనే మనిషి రవాణా సాధన కోసం చక్రాన్ని కనిపెట్టడం వలన ఈరోజు కోట్లాది మైళ్ళ దూరాన్ని వేగంగా చేరుకోవడానికి సాధ్యమైందని, నేవిగేషన్ ద్వారా ప్రపంచంలోని ఎక్కడెక్కడో వున్న ప్రదేశాలను కనుక్కోవడం, ప్రింటింగ్ ప్రెస్ మొదలు, నాటి పారిశ్రామిక విప్లవం నుండి నేటి కృూఎత్రిమ మేధ వరకు మనిషి ఇంకా ఇంకా మెరుగైన జీవితం కోసం పాటు పడుతున్నారని, ఇప్పటికే ఆర్టిఫిషల్ ఇంటిలెజెన్స్ ఏరో స్పెస్, హెల్త్ కేర్, ఫైనాన్స్, రిటైల్, మ్యానుఫాక్చరింగ్, ట్రాన్స పోర్టేషన్ . లాజిస్టిక్స్, మార్కెటింగ్, సైబర్ సెక్యూరిటీ, ఎడ్యుకేషన్, టెక్స్ టైల్స్ తదితర అనేక రంగాల్లో ప్రవేశించి వినూత్న అభివృూఎద్ధికి దోహదపడుతున్నదని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్య మండలి ఛైర్మెన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి అన్నారు. కృూఎత్రిమ మేధ మరియు ఆధునిక డిజిటల్ సాంకేతికతలను ఉపయోగించుకుంటూ సుస్థిర అభివృూఎద్ధిని సాధించడమే లక్ష్యగా గచ్చిబౌలి లోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ అఫ్ ఇండియా ఆధ్వర్యంలో జయప్రకాశ్ నారాయణ్ కాలేజ్ అఫ్ ఇంజనీరింగ్ మరియు అవినాష్ గ్రూప్ అఫ్ ఇనిస్టిట్యూషన్స్ సంయుక్తంగా మంగళవారం 25 ఫిబ్రవరి, 2025న ఏర్పాటు చేసిన జాతీయ సెమినార్ లో ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎస్కి ప్రాంగణంలోని కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన ఈ సమావేశంలో వివిధ కాలేజీలకు చెందిన సుమారు వేయి మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలకిష్టా రెడ్డి మాట్లాడుతూ,... వికసిత భారత్ లక్యంగా ప్రపంచ దేశాలతోనే పోటీ పడుతున్న భారతదేశంలో 65 శాతం వున్న యువత టక్నాలజీని అందిపుచ్చుకోవాలన్నారు. ప్రపంచంలోని దాదావు అన్ని దేశాలకు స్కిల్డ్, అన్ స్కిల్డ, సెమి స్కిల్డ, వర్కర్స్ ను అందిస్తున్న భారతదేశ 2047 నాటికీ సుస్థిర అభివృూఎద్ధిని సాధిస్తుందని, ఇందుకు యువత తమ మేధస్సును మరింత పదును పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్ వేర్ అండ్ సర్వీస్ కంపెనీ (నాస్కామ్) వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సంధ్య చింతల మాట్లాడుతూ... స్టీమ్ ఇంజన్ కనుక్కోవడం ఒక టెక్నాలజీ అయితే, విద్యుత్ విప్లవం మరొక గొప్ప టెక్నాలజి కాగా ప్రస్తుతం కంప్యూటర్ సిస్టమ్స్ నుండి అగ్మెంటేడ్ రియాలిటీ, రోబోటిక్స్, బ్లాక్ చైన్, 3డి ప్రింటింగ్, క్వాంటమ్ కంప్యూటింగ్, క్లౌడ్ కంప్యూటింగ్, న్యానో టెక్నాలజీ అన్నీ కూడా ఆర్థిక రంగం నుండి ఆరోగ్య సంరక్షణ వరకు ప్రపంచ వ్యాప్తంగా ఒక నూతన సాంకేతిక విప్లవాలకు నాంది పలికాయన్నారు. సమావేశంలో పాల్గొన్న యువతను ఫ్యూచర్ అఫ్ ఇండియాగా ( ) సంధ్య చింతల సంబోధిస్తూ రేపటి ఉజ్వల భారతావనికి కావాల్సింది యువత అని, అద్భుతమైన సమయాన్ని వృూఎధా చేసుకోకుండా శాస్త్ర సాంకేతిక రంగాల్లో తమ మేధస్సును ఉపయోగిస్తూ దేశ అవసరాలకు వినియోగించాలన్నారు. ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ అఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వర్ రావు మాట్లాడుతూ... తమ కాలేజి ద్వారా నిత్య నూతనంగా వచ్చే అన్ని టెక్నాలజీలపై సంబంధిత విషయ పరిజ్ఞానం వున్న నిపుణుల ద్వారా శిక్షణ ఇస్తామని, దేశంలోని వివిధ ప్రాంతాల్లోని వివిధ కార్యాలయాల్లో పనిచేస్తున్న సుమారు ఏడు వేల మందికి ఏటా శిక్షణ ఇస్తామన్నారు. ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన కింద సుమారు 17 కళాశాలలకు చెందిన వందలాది మంది విద్యార్థులకు ఇప్పటికే శిక్షణ ఇచ్చామన్నారు.సమావేశంలో యూజ్ అఫ్ ఏఐ ఇన్ ప్రివెంటింగ్ , ఫోర్ కేస్టింగ్ డెటెక్టింగ్ మ్యాటర్స్ రిలేటెడ్ టు ఎర్త్, ఎయిర్, వాటర్, స్కై అండ్ ఎనర్జి ( , , , , ) విషయమై రిటైర్డ్ ఐజి డాక్టర్ ఎస్. ఉమాపతి, కృూఎత్రిమ మేధ , డిజిటల్ స్కిల్లింగ్ అండ్ సస్టైనబిలిటీ , బ్రిడ్జింగ్ ది గ్యాప్ ఫర్ ఎ- స్మార్టర్ టుమారో (. ్రా , ) విషయమై నాస్కామ్ వైస్ ప్రెసిడెంట్, ఐటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సంధ్య చింతల, లేటెస్ట్ అడ్వాన్స్ మెంట్స్ అండ్ రీసర్చ్ ఇన్ ఏఐ ఫర్ సస్టైనబిల్ డెవలప్ మెంట్ ( ) విషయమై పూర్వ ఐఐటీ రూర్కీ విద్యార్థి, ఫ్యూచర్లీ ఇంక్ శ్రీ ప్రమోద్ చింతపెంట, క్యారీర్ ఆపర్చునిటీస్ ఇన్ ఏఐ, డ్రైవింగ్ సోషల్ ఇంపాక్ట్ పై అసోసియేట్ వైస్ ఛాన్సలర్ యూనివర్సిటీ అఫ్ ఎమెర్జింగ్ టెక్నాలజీస్ డాక్టర్ హఫీజ్ భాష, ,సైబర్ సెక్యూరిటీ రెసెర్చర్ శ్రీనివాస్ భూసారవు, ఎండ్ నౌ ఫౌండేషన్ ఫౌండర్ డాక్టర్ అనిల్ రాచమళ్ళ, మాట్లాడారు. ఇంకా, సింగవురం సాయి కృూఎష్ణ సైబర్ సెక్యూరిటీ రిస్క్ పై ప్రసంగిస్తే, కశ్యప్ కొంపెల్ల,, విజయ్ కుమార్ మక్యాం , జయప్రకాశ్ కాలేజ్ హెడ్ కె.ఎస్. రవి కుమార్, అవినాష్ కాలేజ్ డీన్ సుశీల, ఇంటిలిజెంట్ ట్రాఫిక్ మేనేజిమెంట్ -ఈ చలాన్ సిస్టమ్ పై తెలంగాణ పోలీస్ కమాండెంట్ కంట్రోల్ కార్యాలయంలోపనిచేస్తున్న పోలీస్ ఉన్నతాధికారి నర్సింగ్ రావు, తదితరులు మాట్లాడారు. ముగింపు సమావేశంలో పాల్గొన్న తెలంగాణ ప్లానింగ్ బోర్డు వైస్ ఛైర్మెన్ డాక్టర్ జి. చిన్నారెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో ఈరోజు అన్నిచోట్లా వినబడుతున్న మాట ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్సు అన్నారు. ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్సు పై ఇటీవల ఫ్రాన్స్ లో అంతర్జాతీయ సమావేశం జరిగిందని, భారత ప్రధాని కూడా ఈ సమావేశంలో పాల్గొని కృూఎత్రిమ మేధ ప్రాముఖ్యతను వివరించారన్నారు. ఆసిఫాబాద్ జిల్లాలోని గిరిజనులు మాట్లాడే గోండు భాష లిపిని కృూఎత్రిమ మీద ద్వారా కనిపెట్టిన విషయాన్నీ భారత ప్రధాని ఇటీవల మన్ కీ బాత్ లో వివరించారన్నారు. అణుశక్తి మరియు అణు బాంబు ఆవిష్కరణకు కారణమైన ఐన్ స్టీన్ మెదడును లేబరేటరీలో భద్ర పరచడం జరిగింది. ఇంతకన్నా ఇంకా ఎక్కువ మేధావి తనం కృూఎత్రిమ మేధలో దాగి ఉందన్న నిజం ఈరోజు తెలుస్తున్నది. దేశంలోని అన్ని పరీక్షల్లో ఎక్కువ మార్కులు తెచ్చుకుంటున్న తెలంగాణ విద్యార్థులు భవిష్యత్తులో కృూఎత్రిమ మేధ పై మరిన్ని పరిశోధనలు చేసి ప్రపంచానికి మరొక కొత్త విషయాన్నీ చెప్పే విధంగా తయారు కావాలన్నారు. కార్యక్రమం మొత్తం ఫ్యాకల్టీ డెవలప్ మెంట్ సెల్ హెడ్ ఇంజనీర్ సాయి కిషోర్ ఆధ్వర్యంలో జరిగింది.

# జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీకి ఎన్నికైన వారికి సర్టిఫికెట్లు ప్రదానం



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీకి ఎన్నికైన వారికి మంగళవారం సర్టిఫికెట్ల ను ప్రధానం చేసారు. జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యుల ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగిన నేపథ్యంలో గెలుపొందిన వారికి సెక్రటరీ సత్యనారాయణ ఆధ్వర్యంలో సర్టిఫికెట్లను అందజేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి పాల్గొన్నారు. స్టాండింగ్ కమిటీ సభ్యులు గా గెలుపొందిన 15 మందిలో 10 మందికి సర్టిఫికెట్ అందజేశారు. చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, హస్తినావురం కార్పొరేటర్ బాణోత్ సుజాత, అక్బర్ బాగ్ కార్పొరేటర్ సయ్యద్ మిన్హా జుద్దీన్, చాంద్రాయణగుట్ట కార్పొరేటర్ అబ్దుల్ వాహబ్, ఘాన్సీ బజార్ కార్పొరేటర్ ప్రవీణ్ సుల్తానా, దూద్ బౌలి కార్పొరేటర్ మహమ్మద్ సలీమ్, టోలి చౌకి కార్పొరేటర్ డా.ఆయేషా హుమేరా, హిమాయత్ నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ, రహమత్ నగర్ కార్పొరేటర్ సి.ఎన్.రెడ్డి, రామచంద్రపురం కార్పొరేటర్ బురుగడ్డ వుష్ప ఉన్నారు.



# మహా కుంభ మేళాలో జూబ్లీహిల్స్ బీజేపీ నేతలు





వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: జూబ్లీహిల్స్ బీజేపీ నేతలు పలువురు, వారి కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి మహా కుంభ మేళాను దర్శించుకున్నారు. ఈసందర్భంగా వారు శ్రీశ్రీశ్రీ ప్రయాగ్‌రాజ్ త్రివే ణి సంగమంలో స్నానమాచరించి గంగమ్మ ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ యాత్రలో వారు శ్రీ ప్రయాగ్‌రాజ్, కాశీ, అయోధ్య వంటి ప్రసిద్ధ పుణ్య క్షేత్రాలను దర్శించుకొని తరించినట్లు బీజేపీ సీనియర్ నాయకులు బరిగెల జ్ఞానేశ్వర్ తెలిపారు. మహా కుంభమేళా యాత్రలో పాల్గొన్న వారిలో తనతోపాటు పార్టీ నేతలు పులిరామ్, చెన్ను స్వప్న, సుప్రియగౌడ్, హరిణి, నాగలక్ష్మి తదితరులతోపాటు వారి కుటుంబ సభ్యులు, మిత్రులు ఉన్నట్లు జ్ఞానేశ్వర్ తెలిపారు.

# పవర్ గ్రిడ్ చీఫ్ మేనేజర్ నర్సింగరావు గొంతుకోసుకొని ఆత్మహత్య



సీతాఫలమండి, మేజర్ న్యూస్: చిలకలగూడా పోలీస్ స్టేషన్ పరిధిలోని మేడిబావి వద్ద నర్సింగ్ రావు అనే వ్యక్తి గొంతు కోసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ కలహాలు, ఆస్తి తగాదాల మూలంగానే ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు భావిస్తున్నారు. ఘటనాస్థలికి చేరుకున్న చిలకలగూడా పోలీసులు.. నర్సింగరావు ఘట్కేసర్ లోని పవర్ గ్రిడ్‌లో చీఫ్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఘటనస్థలిని పరిశీలించిన ఈస్ట్ జోన్ అదనపు డీసీపీ నర్సయ్య ఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. భార్యాభర్తల మధ్య గత కొన్నాళ్లుగా గొడవలు జరుగుతున్నట్లు తెలిపారు. నర్సింగ్ రావు మానసిక పరిస్థితి కూడా బాగాలేదని అదనపు డీసీపీ నరసయ్య తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినట్లు వెల్లడించారు.

# సుప్రియ చక్రవర్తి 'సారంగి' ప్రథమ వార్షికోత్సవం...!!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : సుమధుర సుస్వరాల రాగమంజరి -శీర్షికన సారంగీ మ్యూజిక్ అకాడమీ (వ్యవస్థాపక అధ్యక్షులు-సుప్రియ చక్రవర్తి) ప్రథమ వార్షికోత్సవాన్ని త్యాగరాయగానసభలో నిర్వహించారు.ప్రముఖ సాహితీవేత్త ఓలేటి పార్వతీశం(దూరదర్శన్) ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గాయని సురేఖామూర్తి, రచయిత్రి టీవీ సుందరవల్లి శ్రీదేవి, గాయని అవరపల్లి శ్రీదేవి, నాట్యకళాకారిణి స్వాతి భాగవతుల అతిథులుగా హాజరయ్యారు.సభకు లంక లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు(యువకళావాహిని అధ్యక్షులు).సుప్రియ చక్రవర్తి శిష్యబృందంచే సంగీత కార్యక్రమం మధురంగా సాగింది. సుసర్ల శర్మ (మృదంగం), కల్మనూర్ శ్రీనివాసాచార్యులు(వయోలిన్) వాద్యసహకారాన్ని అందించారు. వేపా పార్వతీశం వ్యాఖ్యానం అందించారు.సారంగి మ్యూజిక్ అకాడమీ అధ్యక్షులు కే.సుప్రియా చక్రవర్తి ఈ వేడుకను ఘనంగా నిర్వహించారు.

# మానవత్వానికి మారుపేరుగా నిలుస్తున్న పాతబస్తీ ఉప్పుగూడ ఆశోక్‌నగర్ నివాసి సంఘ సేవకుడు వి.హెచ్. కిషన్

- "నిరుపేద అంతిమ యాత్ర నిర్వహించే సమితి"ద్వారా నిరుపేదలు చనిపోతే వారి అంత్యక్రియల నిర్వహణ
- సెంట్రింగ్ కార్మికుడిగా-ఆటో డ్రైవర్‌గా-సంఘ సేవకుడిగా-చివరికి అంతిమ యాత్రలు నిర్వహించే అవతారం
- రాష్ట్రంలోని అన్ని శ్మశాన వాటికల్లో నిరుపేదలు మృతి చెందితే,వారి దహన సంస్కారాలు ఉచితంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించాలి










సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: అది అక్షరాల పాతబస్తీ ప్రాంతంలోని ఉప్పుగూడ ఆశోక్‌నగర్ బస్తీ చారిత్రాత్మకమైన "శ్రీకాళికా మాతా దేవాలయం" ప్రహారీగోడకు అనుకునే ఉండే మురికివాడ ప్రాంతం. ఆ ప్రాంతంలోనే ఓ 50 గజాల,సాదా,సీదా రేకుల ఇల్లు. ఆ ఇంటి పైన చూస్తేచాలు.... ఒక్కసారిగా అందరు షాక్ కావల్సిందే. ఏందుకంటారా.... అందరు తమ ఇండ్లకు సదనం...నిలయం....పలు రకాల పేర్లతో అందంగా ఇంటిని ముస్తాబు చేసుకుంటారు. అయితే.... ఇక్కడి వ్యక్తి రేకుల ఇంటి పైన ఉన్న బోర్డునుచూస్తే అందుకు ఆశ్చర్యపోవల్సిందే .ఏందుకంటారా.... అక్షరాల అతని ఇంటి పైన పెద్ద అక్షరాలతో లిఖించిన పెద్ద బోర్డు దర్శనం ఇస్తుంది. అ బోర్డులో ఏ ముందంటే..... "నిరుపేద అంతిమ యాత్ర నిర్వహించే సమితి" అనే పేరు పెద్ద అక్షరాలతో దర్శనం ఇస్తుంది. వాస్తవానికి ఏవరైన తన ఇంటిపైనే అంతిమ యాత్ర నిర్వహించే బోర్డు పెట్టుకోడానికే ఎంతో జంకుతారు. అయితే, ఈ వ్యక్తి విషయం గురించి తెలుస్తే, అంతా ఆశ్చర్య పోవల్సిందే. ఇంతకి ఆ వ్యక్తి ఏవరో తెలుసా.... అతనే మెడలో,చేతిలో కడియాలు వేసుకుని, సన్నని మీసాలు తిప్పి కనిపిస్తాడు. ఏవరైనా నిరుపేద చనిపోతే సమితి తరపున మృతుడి కుటుంబానికి అండగా నిలిచి,వారినుంచి ఒక్క రూపాయికూడా ఆశించకుండా సమితి తరపున అంత్యక్రియలు నిర్వహించడంలో ఎంతో కీలక పాత్రను పోషిస్తున్న వ్యక్తియే "వెట్టి హైనల కిషన్ (56). అతను చదివింది పదవ తరగతి వరకే, అయినప్పటికి, ఆయన సమాజంపట్ల ఎంతో ప్రేమను కనబరుస్తుంటాడు. అతని బ్రతుకు జీవనం ఏలా సాగిందంటే..... పొట్ట కూటికోసం ఏమాత్రం సిగ్గు పడకుండా మొదట సెంట్రింగ్ కార్మికుడిగా.... ఆటో డ్రైవర్‌గా.... స్థానిక సంఘ సేవకుడిగా.... ఎంతో కీలకమైన పాత్రను పోషించాడు. అన్ని పాత్రలు పోషించిన తర్వాత ప్రస్తుతం ఆయన ఏకంగా నిరుపేదలు చనిపోతే దహన సంస్కారాలకు డబ్బులులేని వారికి తాను అండగా నిలుస్తానని,తమ సమితి ప్రతినిధుల,దాతల సహకారంతో ఏవరైనా నిరుపేదలు చనిపోతే,వెంటనే మృతుడి ఇంటికివెళ్ళి,మరణించిన వారి శవానికి శ్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించడం ఎంతో ఆశ్చర్యకరమే. శ్మశాన వాటికలో దహన సంస్కారాలు నిర్వహించడంకూడా ఎంతో ఖర్చుతో కూడుకున్నదే. అంతటి ఖర్చునుసైతం సమితి తరపున భరించి, మరణించిన నిరుపేదల అంత్యక్రియలను ఎంతో చక్కగా నిర్వహించడంలో కిషన్,సమితి ప్రతినిధులు పోషిస్తున్న పాత్ర ఎంతో అమోఘం....అద్భుతం....

**వి.హెచ్. కిషన్ వ్యక్తిగత బ్రతుకు జీవనంకు సంబంధించిన పూర్తి వివరాలు....**

పాతబస్తీ ఉప్పుగూడలోని ఆశోక్‌నగర్‌కు చెందిన వి.హెచ్.కిషన్ 1968లో స్వర్గీయ జంగయ్య,తల్లి స్వర్గీయ వి.హెచ్.బాలమ్మల దంపతులకు జన్మించారు. కిషన్ సతీమణి వి.హెచ్. అరుణ,కూతుళ్ళు భార్గవి,ఆర్తీ,జయంతిలు ఉన్నారు. కిషన్ భార్య సమితిలో వర్కింగ్ వైస్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. వి.హెచ్. కిషన్ తండ్రి చనిపోవడంతో,కుటుంబ బరువు బాధ్యతలు ఇతనిమీదే పడింది. బ్రతుకు జీవనంకోసం కిషన్ మొదట 1985వ సంవత్సరంనుంచి 2010 వరకు సెంట్రింగ్ కార్మికుడిగా పనిచేశాడు. ఆ తర్వాత 1998వ సంవత్సరంనుంచి 2004 వరకు ఆటో డ్రైవర్‌గాకూడ జీవనాన్ని కొనసాగించాడు. ఆ తర్వాత సోషల్ వర్కర్‌గా పనిచేస్తూ ఉప్పుగూడ,లలితాబాగ్ డివిజన్‌లోని పలు బస్తీ ప్రజలనుకల్సి వారి సమస్యలను తెలుసుకుని,స్థానిక ప్రజాప్రతినిధులను ,బల్దియా,మండల, జలమండలి,విద్యుత్ అధికారులనుకల్సి తనవంతు సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. కరోనా మహామ్మారి సమయంలో నిరుపేదలకు బియ్యం,కూరగాయలనుకూడ పంపిణీ చేశారు. ఇదిలా ఉండగా దారిద్ర్యరేఖకు దిగువగా ఉండి నిరుపేదగానున్న వ్యక్తి ఆకస్మాత్తుగా చనిపోయి, అంత్యక్రియలు చేసేందుకు మృతుడి కుటుంబీకులవద్ద డబ్బులు లేక దుఃఖంలోనున్న మృతుడి కుటుంబీలనుచూసి ఎంతో చలించిపోయి, ఇకనుంచి ఏ కులానికి చెందిన దారిద్ర్యరేఖకు దిగువనున్న నిరుపేదలు ఏక్కడైనా సరే,వారి దహన సంస్కారాలను నిర్వహించాలనే ధృఢ సంకల్పాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. ఇంకేముంది.... 2022లో ప్రత్యేకంగా స్థానికంగానున్న కొందరితోకల్సి ఏకంగా "నిరుపేద అంతిమ యాత్ర నిర్వహించే సమితి"పేరిట స్వచ్ఛంధ సంస్థ ప్రారంభానికి శంఖారావం పూరించారు.

**వి.హెచ్. కిషన్ చేపడుతున్న అంతిమ యాత్ర కార్యక్రమానికి అండగా నిలుస్తున్న సమితి ప్రతినిధులు..** "నిరుపేద అంతిమ యాత్ర నిర్వహించే సమితి"సంస్థ వ్యవస్థాపక అధ్యక్షు లుగా వి.హెచ్. కిషన్,చైర్మన్ వి. శ్రీహరి, చీఫ్ అడ్వయిజర్ వర్కల సత్యనారా యణ,ప్రధాన కార్య దర్శి సిహెచ్. నాగరాజ్ ,జాయింట్ సెక్రెటరి జి. బిక్షపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం. సత్యనారా యణ,(టైలర్),వర్కింగ్ వైస్ ప్రెసిడెంట్ వి.హెచ్. అరుణ ,ఎం. ఆశోక్,జి. నరేం దర్,వి. ఆంజ య్య,ఎం. సతీష్,ఎ. పం డరినాథ్,జి. జనార్థన్,ఎస్.శేఖర్,ఏ. అనంతరెడ్డి,ఎస్ .శ్రీనివాస్‌గౌడ్‌తోపాటు మరికొందరు దాతలు కిషన్ చేపడుతున్న కార్యక్రమాల్లో తమవంతు సామాజీక సేవలో తగిన పాత్రను పోషిస్తున్నారు. ప్రస్తుతం సమితిలో 40మందికిపైగా ఉన్న సభ్యుల తోపాటు కొందరు దాతలుకల్సి, ఉచిత అంత్యక్రియల కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఇప్పటివరకు తమ సమితి 10 మంది మరణించిన నిరుపేదలకు అంత్యక్రియలను మృతుడి కుటుంబీకులతోకల్సి దగ్గర ఉండి అంత్యక్రియలను నిర్వహించడం జరిగిందని వి.హెచ్. కిషన్ "మేజర్‌న్యూస్"కు తెలిపారు.

**రాష్ట్ర ప్రభుత్వ--ప్రజాప్రతినిధుల-అధికారుల-దాతల సహకారం ఉంటే బ్రతికున్నంత కాలం నిరుపేదల అంత్యక్రియలను నిర్వహిస్తా-వి.హెచ్. కిషన్.....**

దారిద్ర్య రేఖ దిగువననున్న నిరుపేదలు చనిపోతే, వారి దహన సంస్కారాలను శ్మశాన వాటికలో నిర్వహించాలంటే డబ్బుతో కూడుకున్నదని,ఆలాంటి నిరుపేదల మృతదేహాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డిగారు తగిన జోక్యం చేసుకుని,రాష్ట్రంలోని అన్ని శ్మశాన వాటికల్లో నిరుపేదగానున్న వ్యక్తి మృతదేహానికి ఉచితంగా శ్మశాన వాటికల్లో దహన సంస్కారాలు నిర్వహించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌డ్డి ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్లకు తగిన ఆదేశాలు జారీ చేసేందుకు తగిన చొరవ తీసుకోవాలని వి.హెచ్. కిషన్ కోరారు. పాత నగరంలోని కందికల్‌లోని నల్లవాగు శ్మశాన వాటికలోకూడ నిరుపేద శవాలకు ఉచితంగా దహన సంస్కారాలు నిర్వహించేందుకు బల్దియా మేయర్,కమీషనర్‌కూడ తగిన చొరవ తీసుకోవాలన్నారు. మానవత్వంతో రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని, తాను బ్రతికున్నంత కాలం నిరుపేద శవాలకు అంత్యక్రియలు నిర్వహించేందుకు ఏప్పటికి సిద్ధంగా ఉంటానని కిషన్ తెలిపారు. ఏవరైనా దారిద్ర్య రేఖకు దిగువగా ఉన్న నిరుపేద వ్యక్తి చనిపోయి,అంత్యక్రియలు చేసేందుకు తగిన ఆర్థిక స్థోమత లేనివారు,తన ఫోన్ 9100391564 అనే నెంబర్‌ను సంప్రదించాలని వి.హెచ్. కిషన్ తెలిపారు. ఏది ఏమైన కిషన్‌లాంటి వ్యక్తులు నేటి సమాజానికి ఎంతో అవసరం. ఏందుకంటారా.... నేటి పరిస్థితుల్లో ఏవరైనా చనిపోతే అంత్యక్రియలు నిర్వహించడంలోకూడ ఎంతో సెంటిమెంట్‌ను పెట్టుకుంటారు. అయితే... కిషన్ విషయంలోమాత్రం అందుకు భిన్నంగా స్పందిస్తాడు. ఏమాత్రం సెంటిమెంట్‌ను పట్టించుకోకుండా ఎంతో నిస్వార్థంగా, నీతి,నిజాయితీగా నిరుపేద మృతుడి కుటుంబీకులనుకల్సి,వారితోనే అంత్యక్రియల కార్యక్రమాన్ని దగ్గర ఉండి నిర్వహించడం ఆయనలోనున్న మానవత్వ గుణం. అందుకే ఓ సినీమాలోని పాట గఅక్షరాల గుర్తుకు వస్తోంది.... ఆ పాటయే "నూటికో...కోటికో....ఒక్కరూ.... ఏప్పుడో....ఏక్కడో....పుడతారూ..... అది కిషన్‌లాంటి వ్యకి పాతబస్తీకి చెందడం కావడం ఎంతో గమనార్హం. కిషన్ అన్నా చేపడుతున్న నిరుపేద అంతిమ దహన సంస్కారం కార్యక్రమంకు మావతాధృకృథంతో స్పందించి, ఆయనకు అండగా నిలవల్సిన అవసరం ఎంతో ఉంది. జై....భోలేనాథ్.

# మధురానగర్‌లో కన్నుల పండువగా హనుమత్ వైభవోత్సవాలు

## అంగ రంగ వైభవంగా లక్ష అరటి పండ్లతో అర్చన







వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: మధురానగర్ శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థానంలో మూడు రోజుల పాటు మాఘమాస హనుమత్ వైభవోత్సవాలు కన్నుల పండువగా జరిగాయి. చివరి రోజైన మంగళవారం లక్ష కదళీ ఫల (అరటి పండ్ల) అర్చన అంగ రంగ వైభవంగా సాగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్న ఈ కార్యక్రమం శ్రీశ్రీశ్రీ అష్టాక్షరి సంపత్ కుమార్ జీయర్ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో కొనసాగింది. భక్తులు ఈ సందర్భంగా అష్టాక్షరి సంపత్ కుమార్ స్వామి వారి మంగళా శాసనములను, వేద ఆశీర్వచనములను పొందుకొని తరించారు. కార్యక్రమానికి సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి హాజరై శ్రీ అభయాంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు నిర్వాహకులు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇక సాయంత్రం తిరువీధి ఉత్సవ కార్యక్రమాన్ని శోభాయమానంగా నిర్వహించారు. కార్యక్రమాలన్నీ ఆలయ ప్రధాన అర్చకులు పవన్ కుమార్ స్వామి నేతృత్వంలో కన్నుల పండువగా జరిగాయి. అదే విధంగా బుధవారం 'మహా శివరాత్రి' పర్వదినాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్తలు తోటకూర నరసింహారావు, తోటకూర వెంకటరమణ తెలిపారు.

# కాలనీలలో సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేయండి

## మెట్రో వాటర్ వర్క్స్ ఎండి అశోక్‌రెడ్డికి వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం 10 కోట్ల రూపాయల నిదులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కోరారు. ఈ మేరకు మెట్రో వాటర్ వర్క్స్ ఎండి అశోక్‌రెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేశారు. చింతల్‌కుంట ఎల్.పి.టి మార్కెట్ వెనుక నుంచి సరస్వతినగర్ వరకు నూతన యుజిడి పైప్ లైన్‌లు వేయాలని కోరారు. ఈ పైప్ లైన్ల ఏర్పాటు వల్ల చుట్టు పక్కల కాలనీ వాసులకు మేలు చేకూరుతుందని తెలిపారు. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని గౌతమినగర్ కాలనీ, సాహెబ్‌నగర్ వీకర్ సెక్షన్ కాలనీ, సాహెబ్‌నగర్ హజ్మియగూడ ప్రాంతాల్లో దాదాపు 30 సంవత్సరాల క్రితం అమర్చిన యూడిజి పైప్ లైన్ల స్థానంలో 200 యం. యం డయా కొత్త పైప్ లైన్ ఏర్పాటు చేయాలని కోరారు. ప్రధాన సమస్యలైన వీటిని తొలుత పూర్తి చేసి మిగతా పనులను దశల వారిగా పూర్తిచేయాలని అభ్యర్థించారు. దీనిపై వాటర్ వ ర్క్స్ యండి అశోక్‌రెడ్డి సానుకూలంగా స్పందించి అవసరమైన నిధులు మంజూరు చేసి పనులను త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మన్సూరాబాద్ మాజీ కార్పోరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బారాస పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు రవి ముదిరాజ్, రఘువీర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలి : కమిషనర్ ఎన్ వసంత

- నీటి సరఫరాలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు
- వేసవి కాలంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి
- మంచినీటి సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించి అదనంగా సరఫరా చేయాలి

జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో మంచినీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని కమిషనర్ ఎన్ వసంత సంబందిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కార్పోరేషన్ కార్యలయంలో డీఈ మాదవచారి, ఎచ్‌ఎండబ్ల్యూఎస్ఎస్ మేనేజర్ కౌశిక్, మున్సిపల్ మంచినీటి సరఫరా సిబ్బందితో కలిసి సమావేశం నిర్వహించారు. రానున్న వేసవికాలం దృష్య ప్రజలకు ఇబ్బందులు లేకుండా సరఫరా చేయాలన్నారు. ఎక్కడైన పైప్ లీకేజీల వంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. జవహర్‌నగర్‌లో మంచినీటి సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించి అదనంగా సరఫరా చేయాలన్నారు. నీటి సరఫరాలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.



# మల్కాజిగిరిలో ఆర్‌యుబీ, ఆర్‌ఓబీ నిర్మాణ పనులు ప్రారంభించాలి : ఎమ్మెల్యే



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి నియోజకవర్గంలో రైల్వే క్రాసింగ్ ల వద్ద ఇకనైనా ఆర్ యుబీ, ఆర్ ఓబీ బ్రిడ్జి పనులు ప్రారంభించాలని స్థానిక ఎమ్మెల్యే మర్రిరాజశేఖర్ రెడ్డి కోరారు. అదే విధంగా పలు ప్రాంతాల్లోని రైల్వే స్థలాలలో ఏర్పాటు చేయాల్సిన రోడ్లు, డ్రైనేజ్ నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలన్నారు. మంగళవారం ఆయన, సికింద్రాబాద్ రైల్ నిలయంలో చీఫ్ ఇంజనీర్ మల్లిఖార్జున్, డిఆర్ఏం లోకేష్ విశ్నోయ్ లను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అదనపు బ్రిడ్జీల నిర్మాణం కోసం మంజూరైన రూ.245 కోట్ల నిధులతో ఆర్ కే పురం వద్ద అదనపు ఫ్లైఓవర్ పనుల నిర్మాణం పనులు త్వరగా చేపట్టాలని ఎమ్మెల్యే కోరారు. మౌలాలి జెడ్.ఆర్.టీ.ఐ గ్రౌండ్ సమీపంలోని హనుమాన్ నగర్ హిల్ ఏరియాలో డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటుకు రైల్వే స్థలం ఇవ్వాలని కోరారు. అలాగే గౌతంనగర్ లో ఆర్ యుబి నిర్మాణానికి కావలసిన అన్ని అనుమతులను గతంలోనే రైల్వే శాఖకు అందించామని, నిర్మాణ పనులు మొదలు పెట్టా లని అధికారులను, ఎమ్మెల్యే కోరారు. మచ్చబొల్లారం డివిజన్ పరిధిలోని జనప్రియ వద్ద గతంలో తాను ప్రతిపాదించిన ఆర్ యుబి కోసం నిధులు మంజూరు చేయాలన్నారు. కొత్తబస్తీలోని నాలా ప్రవాహానికి అడ్డుగా ఉన్న రైల్వే టన్నెల్ ను తొలగించి పెద్ద టన్నెల్ ను ఏర్పాటు చేస్తే ప్రవాహం పెరుగుతుందని ఆయన తెలిపారు. ప్రజల ఇబ్బందులను గమనించి ఇకనైనా ఆయా సదుపాయాలు కల్పించాలని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి కోరారు



# హయత్ నగర్ పిఎస్‌ను సందర్శించిన సిపి

హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ను మంగళవారం రాచకొండ సిపి సుదీర్ బాబు సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం రికార్డులను పరిశీలించి, రిసెప్షన్, పెట్రోలింగ్ స్టాక్ ట్వంటీ పలు విభాగాల పనితీరు సీసీటీవీలో నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు. సమస్య ఆత్మక ప్రాంతాల సిబ్బంది ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. మహిళా భద్రత కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.




## సెల్ ఫోన్ల చోరీకి పాల్పడుతున్న మైనర్ బాలుడి అరెస్ట్




హయత్ నగర్, మేజర్ న్యూస్: సెల్ ఫోన్ల చోరీలకు పాల్పడుతున్న మైనర్ బాలుడిని అరెస్ట్ చేసి జ్యుడీషియల్ కస్టడీకి పంపించినట్లు పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. జల్సాలకు అలవాటు పడిన మైనర్ బాలుడు మరో బాలుడు, అతడి అన్న చందు మునగనూర్ తో కలిసి రద్దీ ప్రాంతాల్లో సెల్ ఫోన్ దొంగతనాలకు పాల్పడుతూ తక్కువ ధరకు అమ్ముకొని, వచ్చిన డబ్బులతో జల్సాలు చేసుకొంటారు. మంగళవారం పట్టుబడ్డ మైనర్ బాలుడు వద్ద 63 స్మార్ట్ ఫోన్లు, 8 బేసిక్ సెల్ ఫోన్లు రికవరీ చేసి, బాలుడిని కోర్టులో హాజరు పర్చినట్లు తెలిపారు.

## 8కిలోల గంజాయిని పట్టుకుని 9 మందిని అదుపులోకి తీసుకున్న టాస్క్‌ఫోర్స్ నార్త్ జోన్ టీమ్ పోలీసులు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కమీషనర్ ఆఫ్ టాస్క్‌ఫోర్స్,నార్త్‌జోన్ టీమ్ పోలీసులు,రాంగోపాల్‌పేట్ పోలీసులతోకల్సి అక్రమంగా గంజాయిని తరలిస్తున్న నిందితులనుంచి 8కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని,వారిని రాంగోపాల్‌పేట్ పోలీసులకు అప్పగించినట్లు టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. వై.వి.ఎస్.సుధీంద్ర తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.....టమాట సంజయ్ (24), టమాట పవన్ (26)ఇద్దరు కజిన్స్. వీరిద్దరు మారెడ్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో రౌడీషీటర్లు. జ్వాలా దీపాంశు కుమార్,డప్పు కిరణ్‌కుమార్,కె.నవీన్‌కుమార్, ముత్త కృష్ణ రోహిత్,మార్ప జోయల్ వన్‌శికా,తోట హర్షవర్ధన్ (27),దాసరి దీక్షిత్ సాయికుమార్ (23)లుకల్సి అరకునుంచి తక్కువ ధరకు గంజాయిని తీసుకువచ్చి,అధిక ధరకు అమ్మేందుకు తగిన పథకాన్ని రచించారు. గంజాయి కోనుగోలుకు, సరఫరాకోసం ఇతరుల సహాయం తీసుకుని గంజాయిని అక్రమంగా అమ్ముతున్నట్లు తమ పోలీసులకు విశ్వాసనీయమైన సమాచారం లభించడంతో, రాంగోపాల్‌పేట్ పోలీసులతోకల్సి జేమ్స్ స్ట్రీట్ రైల్వే స్టేషన్ పార్కింగ్ ప్రాంతంలో 8కిలోల గంజాయిని సరఫరాచేసేందుకు తీసుకువెళ్లుతున్న ఏడుగురు పెడ్‌లర్స్‌ను, ఇద్దరు వినియోగదారులను పట్టుకుని,రాంగోపాల్ పేట్ పోలీసులకు అప్పగించినట్లు డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసులో ఇన్‌స్పెక్టర్ కె. సైదులు, ఎస్.ఐ. శ్రీనివాసులు,పి. జ్ఞానదీప్,సి. రాఘవేంద్రరెడ్డి పోలీసు టీమ్,రాంగోపాల్‌పేట్ ఇన్‌స్పెక్టర్ టి. నర్సింగ్‌రావు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## హైదరాబాద్ సిటీ పోలీస రన్ ఫర్ యాక్షన్ 2025 బ్రోచర్‌ను ఆవిష్కరించిన నగర పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మార్చి,8వ తేదిన పీపుల్స్ ప్లాజాలో హైదరాబాద్ సిటీ పోలీస్ రన్ ఫర్ యాక్షన 2025 ఫీచరింగ 2కె అండ్ 5కె క్యాటగిరీస్ ఈవెంట్‌కు సంబంధించిన బ్రోచర్‌ను మంగళవారం తన ఛాంబర్‌లో లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ సేఫ్ట్ డి.సి.పి. లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆసియాలోనే అతిపెద్ద లైఫ్ సైన్సెస్, హెల్త్‌కేర్ కాన్ఫరెన్స్

▶▶ బయో ఆసియా 2025లో తెలంగాణ లైఫ్ సైన్సెస్ సెక్టార్ ▶▶ హాజరైన సిఎం రేవంత్ రెడ్డి








హైదరాబాద్, మేజర్ న్యూస్: ఆసియాలోనే అతిపెద్ద లైఫ్ సైన్సెస్, హెల్త్కేర్ కాన్ఫరెన్స్ బయోఏషియా 2025 22వ ఎడిషన్, మార్పుల ఉత్ప్రేరకాలు – ప్రపంచ ఆరోగ్య సంరక్షణ సరిహద్దులను విస్తరించడం, ఇన్నోవేషన్, సహకారం, పురోగతితో హెల్త్కేర్ను మార్చడం అనే ఇతివృాఎత్తంతో రెండు రోజుల సదస్సు ప్రారంభించారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి క్వీన్స్లాండ్ గవర్నర్ డాక్టర్ జెన్నెట్ యంగ్ , తెలంగాణ ప్రభుత్వం పరిశ్రమలు, వాణిజ్య శాఖల మంత్రి డి శ్రీధర్ బాబు, ఇతర ప్రముఖులు పాల్గొన్న సమావేశం లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి మాట్లాడుతూ బయోఏషియా సంవత్సరాలుగా హైదరాబాద్ను దేశ ప్రపంచ లైఫ్ సైన్సెస్ రాజధానిగా నిలబెట్టడంలో సహాయపడింది. ఈ ఈవెంట్ చాలా ప్రాముఖ్యత కలిగి ఉంది, ఆరోగ్య సంరక్షణ రంగం వృాఎద్ధిలో భారతదేశాన్ని ఒక ముఖ్యమైన ప్లేయర్గా ఉంచడంలో సహాయపడుతుంది. హెల్త్కేర్, బయోసైన్సెస్, లైఫ్ సైన్సెస్, ఫార్మా, బల్క్ డ్రగ్స్, జెనరిక్స్, కాంటాక్ట్ మాన్యుఫ్యాక్చరింగ్ మరియు బయోటెక్ పరిశ్రమలలో హైదరాబాద్ నగరం గొప్ప చరిత్రను కలిగి ఉంది. ఈ రోజు బయో ఆసియాను హోస్ట్ చేయడానికి మేము సంతోషిస్తున్నాము. బయోసైన్సెస్, బయోటెక్, లైఫ్ సైన్సెస్ ఇన్నోవేషన్, ఆర్ అండ్ డి, తయారీ, నైపుణ్యాభివృాఎద్ధి మరియు పెట్టుబడి కోసం మేము హైదరాబాద్ మరియు తెలంగాణలను అతిపెద్ద పర్యావరణ వ్యవస్థలలో ఒకటిగా అభివృాఎద్ధి చేస్తాము. స్వదేశీ, విదేశీ పెట్టుబడులను ఆకర్షించిన రాష్ట్రం మనది. మేము అతి తక్కువ ద్రవ్యోల్బణం రేటును కలిగి ఉన్నాము మరియు తెలంగాణ రాష్ట్రంలో ఉపాధి అవకాశాలను సృాఎష్టిస్తున్నాము. మేము ఇప్పటికే 160 కి.మీ ఓఆర్ఆర్ కలిగి ఉన్నామని, మేము కోర్ అర్బన్ ప్రాంతం వెలుపల 360 కి.మీల రీజినల్ రింగ్ రోడ్ను నిర్మిస్తున్నాము. రెండు రింగ్ రోడ్లను రేడియల్ రోడ్లతో కలుపుతూ రేడియల్ రోడ్ల నెట్వర్క్తో పాటు ఫార్మా, ఈవి యొక్క డేటా సెంటర్లు, గ్రీన్ ఎనర్జీ, సీడ్–ప్రాసెసింగ్, ఇతర తయారీ రంగాల తయారీ కేంద్రాలను రూపొందిస్తున్నామన్నారు. ఓఆర్ఆర్ మధ్య 10 ఫార్మా గ్రామాలను అభివృాఎద్ధి చేస్తున్నామని, ఇవి 5 లక్షల ఉద్యోగాలను సృాఎష్టించగలవు. గ్రీన్ ఫార్మా సిటీ కూడా ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్ కింద కీలకమైన కార్యక్రమం, వేగంగా అభివృాఎద్ధి చెందుతోంది. మేము ఇప్పటికే 6 ఎంఓయు లపై సంతకం చేసామన్నారు. మంగళవారం మరో 11 ఎంఓయు లపై సంతకం చేసామన్నారు. యువతకు మరిన్ని ఉద్యోగాలు కల్పిస్తాము. మేము కొత్త లైఫ్ సైన్సెస్ పాలసీని ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నాము, ఇది రంగానికి ధైర్యమైన కొత్త వృాఎద్ధి పథాన్ని చూపుతుంది. దీనితో మేము సెల్ మరియు జీన్ థెరపీ, జెనోమిక్స్, బయోలాజిక్స్, ప్రెసిషన్ మెడిసిన్, పెప్టైడ్స్, డిజిటల్ ఇన్నోవేషన్, అడ్వాన్స్డ్ ఆర్ డీ, కాంప్లెక్స్ మాన్యుఫ్యాక్చరింగ్ వంటి కొత్త డొమైన్లలోకి ప్రవేశిస్తామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ బయోఏషియా గత 2 దశాబ్దాలుగా అత్యుత్తమ ప్రతిభకు పరాకాష్టగా నిర్మించబడిందని, ఇది ఆరోగ్య సంరక్షణ మరియు విజ్ఞాన పరిశ్రమకు మూలస్తంభంగా మారిందని, గత 12 నెలలుగా లైఫ్ సైన్సెస్ ఎకోసిస్టమ్ పరంగా వేగంగా అభివృాఎద్ధి చెందుతున్న భారతదేశానికి తెలంగాణను గేట్వేగా ఎంచుకున్న అనేక అంతర్జాతీయ మరియు దేశీయ కంపెనీల నుండి పెట్టుబడులు భారీగా పెరిగాయి. జీనోమ్ వ్యాలీ ఎక్సలెన్స్ అవార్డ్ 2025 ప్రఖ్యాత క్యాన్సర్ పరిశోధకుడు డాక్టర్ ప్యాట్రిక్ టాన్, సింగపూర్ ప్రెసిజ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, డ్యూక్ నూస్ మెడికల్ కాలేజీలో సీనియర్ వైస్ డీన్ (పరిశోధన), సింగపూర్ జీనోమ్ ఇన్స్టిట్యూట్లో చీఫ్ సైంటిఫిక్ ఆఫీసర్కి అందించబడింది.

# కారియాసిటీ కార్నివల్ ప్రారంభం



హయత్ నగర్, మేజర్ న్యూస్ః సైన్స్ ఫేర్ ద్వారా విద్యార్థుల నైపుణ్యం వెలికితీసేందుకు దోహద పడుతుందని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. మంగళ వారం కాకతీయ హై స్కూల్ కాకతీయ కాలనీ ఎల్బీ నగర్ లో నిర్వహించిన కారియాసిటీ కార్నివల్ కి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భగా విద్యార్థులు చేసిన కుంభ మేళ, రామాలయం సైన్స్, మతమేటిక్స్ మొదలైన అంశాల్లో ప్రాజెక్ట్ లను పరిశీలించి, ప్రతిభ కనబరిచిన వారిని అభినందించారు. కార్యక్రమంలో లింగోజ్ గూడ కార్పొరేటర్ దర్పల్లీ రాజశేఖర్ రెడ్డి, ఉమా రెడ్డి, కాకతీయ హై స్కూల్ ప్రిన్సిపాల్ సుచిత్ర రెడ్డి, కిషోర్, స్కూల్ స్టాఫ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## జర్నలిస్టు రామకృష్ణ తల్లి లక్ష్మమ్మకు నివాళులర్పించిన పలువురు రాజకీయ ప్రముఖులు, జర్నలిస్టులు

గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 25) : రాజేంద్రనగర్ నియోజకవర్గం పాత్రికేయులు పోతురాజు రామకృష్ణ మాతృమూర్తి పోతురాజు లక్ష్మమ్మ అనారోగ్యంతో ఈ నెల 16 వ తేదీన మృతి చెందింది. ఈ మేరకు నిర్వహించిన దశదినకర్మ, సంతాప కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు లక్ష్మమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, రామకృష్ణ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మణికొండ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాల, వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగళ్ల ధన్‌రాజ్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కోరని బాల్‌రాజ్, ఎమ్మార్పీఎస్ నేత వనం నర్సింహ్మా మాదిగ, క్యాసారం శంకర్ రావు మాదిగ,ప్రేమావతిపేట్ గ్రామ జైభీమ్ జైరామ్ సంఘం సభ్యులు గోల్కొండ రాజ్ కుమార్, ఎడ్లకాడి సూర్యం, ఎడ్లకాడి అనిల్, అరుంధతి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కోరని ప్రసాద్, కోరని వరప్రసాద్, రాజేంద్రనగర్ డివిజన్ భాజాపా అధ్యక్షుడు జీ.బాబురావు, రాజేంద్రనగర్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సీనియర్ రిపోర్టు భుజంగరెడ్డి, వెంకట్, బాలమురళి,కృష్ణ, సుజీవన్ రెడ్డి, నర్సింహ్మా, రవికుమార్, బుచ్చన్న, సతీష్, నర్సింహ్మా, గణేష్, రాజేష్, వెంకటేష్, విజయ్ పాల్గొన్నారు.

# ధూమ్‌ధామ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



హయత్ నగర్, మేజర్ న్యూస్ః ప్రతి ఏడాది మహాశివరాత్రి జాగారం సందర్భంగా నిర్వహించే తెలంగాణ ధూమ్ ధామ్ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుడు జెనిగె విష్ణువర్ధన్ కోరారు. సోమ వారం ఆయన మాట్లాడుతూ 15 సంవత్సరాలుగా నిర్వహి స్తున్న ఈ కార్యక్రమానికి వివిధ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు, హయత్ నగర్ ప్రజలు తరలి వస్తారని తెలిపారు. మహాశివరాత్రి రోజు పెద్ద ఎత్తున నిర్వహించే ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## హైడ్రాలిక్ ఆయిల్‌ను అమ్ముతున్న నిందితుడిని అరెస్టు చేసిన టాస్క్‌ఫోర్స్ –సెంట్రల్ జోన్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఆఫ్జల్‌గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి హెచ్.పి. కంపెనీ లోగో పెట్టి, నకిలీ ఇంజన్ ఆయిల్‌ను అమ్ముతున్నట్లు తమ పోలీసులకు విశ్వాసనీయమైన సమాచారం లభించడంతో,అతని దుకాణంమీద దాడిచేసి,154 లీటర్ల డూప్లికేట్ హైడ్రాలిక్ ఇంజన్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకుని,నిందితుడిని అదుపులోకి తీసుకుని,ఆఫ్జల్‌గంజ్ పోలీసులకు అప్పగించినట్లు టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. వై.వి.ఎస్. సుధీంద్ర తెలిపారు. ఈకేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి....దారిషిఫాకు చెందిన వసీమ్ ఖాన్ (31),ఆఫ్జల్‌గంజ్ ప్రాంతంలోజి.ఎస్.సన్స్ పెట్రో ప్రొడక్ట్స్ పేరుతో అక్రమంగా ముంబాయినుంచి ఏజంట్లద్వారా నకిలీ ఇంజన్ ఆయిల్‌ను తక్కువ ధరకు కొనుగోలుచేసి, ఈ ఆయిల్‌కు హెచ్.పి. కంపెనీ లోగో ను వినియోగించి, ప్లాస్టిక్ బాక్స్,టిన్స్‌లకు హెచ్.పి. కంపెనీ స్టిక్కర్‌ను అంటించి, నకిలీ ఇంజన్ ఆయిల్‌ను వినియోగదారులకు అమ్ముతూ అధికంగా లాభాలు గడిస్తున్నాడు. తమ పోలీసులకు లభించిన విశ్వాసనీయమైన సమాచారం మేరకు మంగళవారం సెంట్రల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులకు లభించిన సమాచారం మేరకు ఆఫ్జల్‌గంజ్ పోలీసులతోకల్సి నకిలీ ఇంజన్ ఆయిల్ అమ్ముతున్న దుకాణంమీద దాడులు నిర్వహించి,154 లీటర్ల నకిలీ ఇంజన్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు డి.సి.పి. తెలిపారు. ఈదాడి కేసులో సెంట్రల్ జోన్ ఇన్‌స్పెక్టర్,ఎస్.ఐ.,సిబ్బందితోపాటు,ఆఫ్జల్‌గంజ్ పోలీసులు పాల్గొన్నారు. విచారణ నిమిత్తం నిందితుడిని ఆఫ్జల్‌గంజ్ పోలీసులకు అప్పగించినట్లు డి.సి.పి. తెలిపారు.

## కోరిన వారి కొంగు బంగారంగా శ్రీ మచిలేశ్వర స్వామి దేవాలయం

గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 25) : కోరిన వారి కొంగు బంగారంగా విరాజిల్లుతున్న, మహిమాన్వితమైన మహాదేవుడి క్షేత్రం నార్సింగి పరిధిలోని మంచిరేవుల గ్రామానికి చెందిన శ్రీ మచిలేశ్వర స్వామి దేవాలయం. మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక కథనం..
శ్రీ ఉజ్జయిని సద్ధర్మ పీట పాలిత శ్రీశ్రీశ్రీ మహాదేవ శ్రీ మచిలేశ్వర స్వామి శ్రీ వీరభద్ర స్వామి మహా శివరాత్రి సందర్భంగా బ్రహ్మోత్సవ కార్యక్రమాన్ని శ్రీ మఠం వారు ఘనంగా నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ నుంచి గండిపేట్ జలాశయంకు వెళ్లే దారిలో మంచిరేవుల గ్రామానికి సంబంధించిన వీరన్న గుట్ట ముచ్కుంద నదీ తీరాన స్వయంభుగా శ్రీశ్రీ మహాదేవ వీరభద్ర స్వామి వెలిశారు. ఈ దేవాలయానికి ఎంతో చరిత్ర ఉందని చరిత్రకారులు కూడా శాసనాల ద్వారా వెల్లడించారు. పురావస్తు శాఖ వారు గుర్తించి ఈ దేవాలయం క్రీస్తు శకం 13 వ శతాబ్ధం కాకతీయుల కాలం నాటిదని గుర్తించారు. సుమారుగా 1200 ఏళ్ల ఉందని వెల్లడించారు. ముఖ్యంగా మహా శివరాత్రి సందర్భంగా మంచిరేవులలోని మహా శివుడిని వీరభద్ర స్వామిని దర్శించుకోవడానికి మన రాష్ట్రంలోని నలుమూలల నుంచే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటాని దేవాలయ ప్రధాన అర్చకులు వెల్లడించారు.

# ఘనంగా ఆగ్రాలో హెచ్ఎస్బీసీ తాజ్ ఓ తాజ్ సాంస్కృతిక ఉత్సవం

- పండిట్ జస్రాజ్ కల్చరల్ ఫౌండేషన్ హెచ్ ఎస్ బి సి తాజ్ ఓ తాజ్
- ఒక ప్రత్యేకమైన సంగీత సాంస్కృతిక వారసత్వ అనుభూతిని విజయవంతం



హైదరాబాద్, మేజర్ న్యూస్: భారతీయ సంగీత సంప్రదాయాలను ప్రోత్సహించడం, తాజ్ మహల్ ఆధ్యాత్మికత, కళాత్మకతను ప్రపంచానికి చాటి చెప్పడమే లక్ష్యంగా ఈనెల 22, 23వ తేదీలలో ఆగ్రాలోని గ్యారహ్ సిద్ధి పార్క్, మహ్తాబ్ బాగ్ సమీపంలో హెచ్ఎస్బీసీ తాజ్ ఓ తాజ్ సాంస్కృతిక ఉత్సవం నిర్వహించనున్నట్లు పండిట్ జస్రాజ్ కల్చరల్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు దుర్గా జస్రాజ్ తెలిపారు. ఈ ఉత్సవం మధ్యాహ్నం మూడున్నర నుంచి సూర్యాస్తమయం వరకు జరగనుందన్నారు. రెండు రోజుల ఈ ఉత్సవాలకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం, పర్యాటక శాఖ - యూపీ, ఆగ్రా డెవలప్మెంట్ అథారిటీ (ఏడీఏ), తాజ్ మహోత్సవ్ మద్దతుతో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ ప్రత్యేక ఉత్సవానికి ఇండియన్ ఆయిల్ (ఐఓసీఎల్), వోల్టాస్ బెకో మద్దతు ఇచ్చాయన్నారు. భారతదేశ సంగీత, నృత్య కళారూపాలు ప్రధానంగా శ్రీకృష్ణుడి లీలల స్ఫూర్తితో ఏర్పడ్డాయన్నారు. మన సంప్రదాయ కళలను పరిరక్షించి, ప్రోత్సహించడం ఎంతో అవసరమన్నారు. భారతీయ కళా సంపదను తాజ్ మహల్ నేపథ్యంతో ప్రపంచ ప్రేక్షకులకు అందించడానికి ఇదే ఉత్తమమైన అవకాశం అన్నారు.

గ్యారహ్ సిద్ధి వద్ద తాజ్ మహల్ నేపథ్యంగా ఉత్సవం జరగడం దాదాపు రెండు దశాబ్దాల తర్వాత జరుగుతుందన్నారు. ఇది ప్రపంచవ్యాప్తంగా ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. భారతీయ సంస్కృతిని మరింత గొప్పగా మార్చేందుకు కట్టుబడి ఉన్నామన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పండిట్ జస్రాజ్ కల్చరల్ ఫౌండేషన్ను ప్రారంభించారని, అప్పటి నుంచి మాపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. తాజ్ మహల్ లాంటి అద్భుతమైన కట్టడం ముందు జరుగుతున్న ఈ వేడుక అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షిందన్నారు.

ఈ సందర్భంగా హెచ్ఎస్బీసీ ప్రతినిధి సందీప్ బాత్రా మాట్లాడుతూ భారతదేశ సంప్రదాయ కళా సంపదను, తాజ్ మహల్ వెనుక ఉన్న గంభీరమైన నేపథ్యంతో సమర్పించే తాజ్ ఓ తాజ్ ఫెస్టివల్లో భాగం కావడం గౌరవంగా ఉందన్నారు. వాద్యకారులు.. సునీల్ అవ్చాట్ (ఫ్లూట్), రామకృష్ణ కరంబేల్కర్ (తబలా), అభినయ్ రావండే (హార్మోనియం), ఓంకార్ దల్వీ (పఖావజ్), ఉద్వ ఖుంబర్ (ఇండీ పర్కషన్), కోరస్ సహకారం దేవేంద్ర చిత్నిస్, వివేక్ నాయిక్, పూర్తి జోషి, దివ్య తావ్డేల కళ ఆహుతులను ఆకర్షించింది.

రెండో రోజు గజల్స్ కలవు. భారతీయ సంగీతంలో గజల్ ఒక అద్భుతమైన భావోద్వేగ గానం. సంగీత జగత్లో చిరస్థాయిగా నిలిచిన జగ్జిత్ సింగ్, మెహ్దీ హసన్, బేగం అక్తర్ వంటి మహా గాయకులకు ఈ గజల్ ప్రదర్శన అంకితం చేయనున్నారు. గాయకులు ప్రతిభా సింగ్ బాఘెల్, మాస్ట్రో దీపక్ పండిట్ ప్రదర్శన ఇచ్చారు . ప్రశాంత్ సోనాగ్రా (తబలా), అతుల్ రనింగా (కీబోర్డ్స్), అఖ్లాఖ్ హుస్సేన్ వర్సి (హార్మోనియం), అర్షద్ ఖాన్ (ఇర్షాద్) వాద్య సహాయం ఇచ్చారు.

ఉస్తాద్ జాకీర్ హుస్సేన్ గారికి ఘన నివాళి పర్కషన్ (తాళ వాద్య సంగీతం) సంగీత హృదయానికి ప్రాణం లాంటిది. ఈ మధురమైన స్వరాల సవ్వడి ప్రతి ఒక్కరినీ స్పర్శించగలదు. ఉస్తాద్ జాకీర్ హుస్సేన్ ప్రపంచవ్యాప్తంగా గొప్ప గౌరవం పొందిన సంగీత విద్వాంసులు. ఈ ప్రదర్శన, ఆయన శక్తివంతమైన సంగీత ప్రతిభకు, సంగీతాభిమానుల హృదయాల్లో ఆయన పెంచిన ప్రేమకు ఒక వ్యక్తిగతమైన సంగీత నివాళి సమర్పించారు. శక్తివంతమైన స్వరాలు, లోతైన ఆధ్యాత్మిక స్వరాలతో అనుసంధానమై, ఈ రెండు రోజుల ప్రత్యేక ఉత్సవం గ్రాండ్ ఫినాలే సూఫీ-క్వావ్వాలి ప్రదర్శనలో ప్రతిధ్వనించనున్నాయి. సూఫీ కవిత్వానికి ఆత్మసంబంధిత గానములు ప్రేక్షకులను మంత్రముగ్ధుల్ని చేసాయి

## దృష్టి మరల్చి బంగారు అభరణాలను తస్కరించిన ముగ్గురు నిందితులను పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ సౌత్ జోన్ పోలీసులు




సిటీబ్యూరో,మేజర్న్యూస్ః ఛత్రీనాక పోలీస్ స్టేషన్ పరిధిలో ముగ్గురు అంతర్ రాష్ట్ర నిందితులుకల్సి గోల్డ్ పాలిష్ పేరుతో దృష్టి మరల్చి,నిండా మోసగించి తప్పించుకుని తిరుగుతున్న ముగ్గురు నిందితులను పట్టుకుని,వారివద్దనుంచి సుమారు రూ.4.85లక్షల విలువైన బంగారు అభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. వై.వి.ఎస్. సుధీంద్ర తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.....జగిత్యాల మేట్‌పల్లికి చెందిన మహ్మద్ సత్తార్ (45),మహ్మద్ అమీర్ (38),మహ్మద్ రియాజ్ మాలిక్ (42)లు బీహర్ రాష్ట్రానికి చెందినవారు. వీరు గోల్డ్ అండ్ సిల్వర్ అభరణాలకు పాలిష్ చేస్తామంటూ గ్రామాల్లో తిరిగేవారు. 2018లో ఈ ముగ్గురు అంతర్‌రాష్ట్ర దొంగలు 2018లో తెలంగాణ రాష్ట్రానికి వచ్చి,ఇదే వృత్తి చేపట్టారు. అమీర్ ఇతరులుకల్సి మూడు పోలీస్ కమీషనరేట్స్‌లలో ఏకంగా 22 డైవర్టింగ్ అటెన్షన్ ఆఫెన్స్‌లకు పాల్పడి,తప్పించుకుని తిరుగుతున్నారని డి.సి.పి. తెలిపారు. వీరిమీద పి.డి.యాక్టుకూడ నమోదుఅయి,జైలు జీవితంకూడ గడిపారు. తిరిగి ఐదు నెలల క్రితం తిరిగి కోరుట్ల, జగిత్యాలలో పాలిష్ వృత్తిని చేపట్టి, ఈనెల 18వ తేదిన ఛత్రీనాక పోలీస్ స్టేషన్ పరిధిలో ముగ్గురు నిందితులుకల్సి నాలుగు తులాల బంగారు అభరణాన్ని పాలిష్ చేస్తామంటూ వారి దృష్టి మరల్చి తప్పించుకుని పరారీ అయ్యారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఛత్రీనాక పోలీసులు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తుండగా, తమ పోలీసులకు లభించిన విశ్వాసనీయమైన సమాచారం మేరకు ముగ్గురు నిందితులను చాకచక్యంగా పట్టుకుని వారివద్దనుంచి 57 గ్రాముల బంగారు అభరణాలను స్వాధీనం చేసుకుని,విచారణ నిమిత్తం ఛత్రీనాక పోలీసులకు అప్పగించినట్లు డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసును సౌత్ జోన్ ఇన్‌స్పెక్టర్ ఎస్. రాఘవేంద్ర ఎస్.ఐ.లు ఎన్. నవీన్,ఎం.మహేష్,కె. నర్సింహులు, జి.ఆంజనేయులు,సిబ్బంది ఛత్రీనాక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఒక్క సిసి కెమెరా వందమంది పోలీసులతో సమానం

- కొత్తూర్ మండలం సిద్ధాపూర్‌లో కాంగ్రెస్ నేత ఎల్లారం శేఖర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి రాసుల జంగయ్య ఆధ్వర్యంలో 12 సిసికెమెరాల ఏర్పాటు
- కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై సిసి కెమెరాలను ప్రారంభించిన సి.ఐ నర్సింహ్మారావు



కొత్తూర్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 25): ఒక్క సిసి కెమెరా వంద మంది పోలీసులతో సమానమని కొత్తూర్ పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నర్సింహ్మారావు అన్నారు. నేరాల అధుపు, దొంగతనాలను నిలువరించడంలో సిసి కెమెరాల పాత్ర అత్యంత కిలక మని, సిద్ధాపూర్ గ్రామంలో ప్రజాహితాన్ని కాంక్షించి సిసి కెమెరాల ఏర్పాటుకు సహకరించిన కాంగ్రెస్ నేత ఎల్లారం శేఖర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు రాసుల జంగయ్యలు అభినంధణీయులని ఆయన పేర్కొన్నారు. కొత్తూర్ మండలం సిద్ధాపూర్ గ్రామంలో కాంగ్రెస్ నేత ఎల్లారం శేఖర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు రాసుల జంగయ్యల ఆధ్వర్యంలో గ్రామస్థుల సహకారంతో గ్రామంలోని దేవాలయాలు, ప్రధాన కూడళ్లలో 12 సిసి కెమెరాలు ఏర్పాటుచేశారు. ఈ మేరకు మంగళవారం నిర్వహించిన కార్యక్రమానికి సి.ఐ నర్సింహ్మారావు ముఖ్య అతిధిగా హాజరై కాంగ్రెస్ నేత ఎల్లారం శేఖర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు రాసుల జంగయ్య, ఎస్.ఐ, పోలీసు ఉద్యోగులు, స్థానిక నాయకులతో కలిసి సిసి కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత ఎల్లారం శేఖర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు రాసుల జంగయ్య, గ్రామస్థులు మాట్లాడుతూ తమ గ్రామంలో మిగిలిపోయిన సాయిబాబా దేవాలయం, మస్జీద్‌తో పాటు పాఠశాల వద్ద మరో నాలుగు కెమెరాలను రెండు రోజులలో ఏర్పాటు చేస్తామని తెలిపారు.

# చీరాల రమేష్‌కు పితృ వియోగం

- పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి
- నివాళులర్పించిన వివిధ పార్టీల నాయకులు





మంచాల, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 25) : బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, మాజీ ఎంపీటీసీ చీరాల రమేష్ తండ్రి చీరాల అంజయ్య అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి , బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి , మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ ఏర్పుల చంద్రయ్య, కాంగ్రెస్ నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, ఆదిబట్ల మున్సిపల్ చైర్మెన్ మర్రి నిరంజన్ రెడ్డి, మంచాల పిఏసిఎస్ చైర్మెన్ వెదిరే హన్మంత్ రెడ్డి తదితరులు అంజయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ, చీరాల రమేష్‌కు ధైర్యం చెప్పి, ఓదార్చారు. పరామర్శించిన వారిలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మెన్ సత్తు వెంకటరమణారెడ్డి, ఇబ్రహీంపట్నం మాజీ ఎంపీపీ కృపేష్, పిఏసిఎస్ డైరెక్టర్ జెనిగే వెంకటేష్, మాజీ వైస్ ఎంపీపీ, బిజేపీ నాయకులు దన్నె భాషయ్య, కాంగ్రెస్ నాయకులు గుండెమోని మల్లేష్, చీమల జంగయ్య యాదవ్, మాజీ ఎంపీటీసీ కావలి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ మంకు ఇందిర, గుడిమల్ల చంద్రయ్య, మార సురేష్, పాతులోత్ శ్రీనివాస్ నాయక్, మాదగోని జంగయ్య గౌడ్ తదితరులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

## సమావేశానికి తరలివచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

★ ఎంఆర్పీఎస్ మండల అద్యక్షుడు పల్లాటి సుధాకర్




మంచాల, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 25) : ఈ నెల 24న నగరంలో జరిగిన ఎంఆర్పీఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావే శానికి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుండి తరలివచ్చి సమావేశాన్ని జయప్రదం చేసిన మండల అద్యక్షులకు, జిల్లా నాయకులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఎంఆర్పీఎస్ మండల అద్యక్షుడు పల్లాటి సుధాకర్ తెలిపారు.

## ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే చర్యలు : తహసీల్దార్ కృష్ణయ్య



చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 25)ః ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ కృష్ణయ్య అన్నారు. మండల పరిధిలోని కమ్మెట రెవెన్యూ పరిధిలోని సర్వే నెం.270లో ప్రభుత్వ భూమికి కబ్జాదారులు వేసిన ప్రీకాస్ట్‌ను మంగళవారం రెవెన్యూ సిబ్బంది జేసీబీ సహాయంతో తొలగించి స్వాదీనం చేసుకున్నారు. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.... ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, ప్రభుత్వ భూములు కబ్జాకు గురైతే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.